అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
సోమవారం 23 జనవరి 2023



సన్మానం

నవతెలంగాణ మోటకొండూర్

గౌడజన హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) ఆధ్వర్యంలో ఆదివారం చాడ గ్రామంలో నూతన అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన గుల్లపెల్లి వెంకటేష్‌గౌడ్, ఉపాధ్యక్షులు మల్లం భిక్షపతిగౌడ్,ప్రధాన కార్యదర్శి శేవ సత్యనారాయణ గౌడ్‌లను ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుల్లపల్లి వెంకటేష్‌గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులు అందరూ ఐక్యతతో ముందుకు సాగాలని గౌడ కులస్తులకు రావాల్సిన హక్కులకై ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శిఖ అరవింద్‌గౌడ్, సూదగాని రాజయ్యగౌడ్, బండిరాజుగౌడ్, బండి సత్యనారాయణగౌడ్,కోలశ్రీశైలంగౌడ్, సీసా రాములుగౌడ్,మల్లం శంకర్‌గౌడ్, కంకటి వెంకటేశ్వర్లుగౌడ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



మండలకేంద్రం నుండి ఆదివారం బీజేవైఎం నుండి బీఆర్ఎస్‌లో ప్రభుత్వ విప్ గొంగి సునీత నిలయంలో ఆలేరు పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య ఆధ్వర్యంలో బీజేవైఎం మాజీ టౌన్‌అధ్యక్షుడు జూకంటి వెంకటేష్, ఆలేరు లైట్ మోటర్ యూనియన్ అధ్యక్షులు మండల రామ్మూర్తిలు చేరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమార్కులదే రాజ్యం

- ఆన్‌లైన్ రాదు...ఆఫ్‌లైన్‌దే జోరు...
- బుక్ చేసుకున్న జాడ లేని ఇసుక
- రోజుల తరబడి ఎదురుచూస్తున్న గృహ నిర్మాణదారులు
- ప్రభుత్వ పనుల పేరిట ఇసుక అక్రమ రవాణా
- అక్రమార్కులకు కాసులు కురిపిస్తున్న ఇసుక
- ప్రభుత్వ ఆదాయానికి పెద్దఎత్తున గండి

నవతెలంగాణ-మిర్యాలగూడ

సామాన్యులకు ఇసుక అందుబాటులో ఉండాలని ప్రభుత్వం ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఆన్‌లైన్ బుక్ చేసుకున్న వెంటనే ఇసుక వినియోగదారులకు సరఫరా అయ్యేది. కాని నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో ఆన్‌లైన్‌కు బదులు ఆఫ్‌లైన్‌లో ఇసుక రవాణా జోరుగా సాగుతుంది. అధికారుల సహకారంతో అక్రమ రవాణా చేస్తున్నారు. ఇసుక అక్రమార్కులే రాజ్యమేలుతు లక్షలు ఆర్జిస్తున్నారు. ప్రభుత్వ పనుల పేరిట ఇసుక అక్రమ రవాణా చేస్తూ కాసులతో జేబులు నింపుకుంటున్నారు. ప్రజాప్రతినిధుల ఒత్తిడి మేరకు అధికారులు అనుమతులు ఇవ్వడంతో యేదేచ్ఛంగా ఇసుక అక్రమ రవాణా జరుగుతుంది. ఇదంతా పోలీసులు రెవెన్యూ అధికారులు కనుసన్నలోనే జరుగుతుండడంతో ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున గండిపడుతుంది.

మిర్యాలగూడ నియోజకవర్గంలోని మిర్యాలగూడ, వేమనపల్లి మండలాల్లో ఇసుక రీచ్‌లున్నాయి. మిర్యాలగూడ మండలంలోని కాల్వపల్లి, తక్కెలపాడు రీచ్‌లుండగా వేములపల్లి మండలంలోని రావులపెంట కామేపల్లి ఇసుకరీచ్‌లున్నాయి. ఈ రీచ్‌ల ద్వారా కేవలం ఆన్‌లైన్ మాత్రమే ఇసుకను సరఫరా చేయాలి. కాని ఆఫ్‌లైన్‌లో ఇసుక రవాణా జోరుగా నడుస్తుంది. నిత్యం వందలాది ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా అవుతుంది. దినదినాభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ పట్టణంలో భవన నిర్మాణాలు కూడా పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఇసుక అవసరం కూడా పెద్ద ఎత్తున ఉంది. దీన్ని ఆసరా చేసుకున్న అక్రమార్కులు ఆన్‌లైన్‌లో కాకుండా ఆఫ్‌లైన్‌లో ఇసుక అక్రమంగా రవాణా చేస్తూ లక్షలు సంపాదిస్తున్నారు. ఈ రీచ్‌ల ద్వారా రోజు వందలాది ట్రాక్టర్ల ఇసుక రాత్రి, పగలు తేడా లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్నారు. అక్రమార్కులు ఇసుకను శివారు ప్రాంతాలలో డంపింగ్ చేసుకొని అత్యవసర పరిస్థితిలో రెట్టింపు ధరలకు



విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

ప్రభుత్వ పనుల పేరిట అక్రమ రవాణా...

ప్రభుత్వ పనుల పేరిట ఇసుకను అక్రమంగా రవాణా చేస్తూ లక్షల ఆర్జిస్తున్నారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలల మరమ్మత్తులకు ఇసుక అవసరం ఉండగా దాని పేరిట పెద్ద ఎత్తున ఇసుక తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మన ఊరు మనబడి పథకం కింద పాఠశాలల మరమ్మత్తులు దాదాపు పూర్తయిన వాటి పేరుతో గత నెల రోజుల నుంచి ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం. పంచాయతీరాజ్ మండల అధికారి సూచన మేరకు తాసిల్దార్ ఇసుక రవాణాకు లెటర్లు ఇస్తున్నారని, దానిపై ఎన్ని ట్రాక్టర్లు అని రాయకుండా ఉదయం నుండి సాయంత్రం వరకు అనుమతి అంటూ లెటర్ ఇవ్వడం వల్ల జోరుగా ఇసుకను రవాణా చేసుకుంటున్నట్లు తెలుస్తుంది. అక్రమార్కులు దీనిని ఆసరా చేసుకొని పంచాయతీరాజ్ అధికారితో ఇసుక అవసరం ఉందని చెప్పించుకుని తాసిల్దార్ ద్వారా ఇసుక లెటర్లు పొందుతూ ట్రక్కులకొద్దీ ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన ఓ ఇసుక దళారీ తహసిల్దార్ నుంచి అనధికారికంగా లెటర్లు పొంది వాటిని ఇసుక రవాణాదారులకు అమ్ముకుంటున్నట్టు సమాచారం. ఒక్కొక్క లెటర్ 2వేల నుంచి 5వేల వరకు విక్రయిస్తున్నట్లు తెలిసింది. రోజు తహసిల్దార్ నుండి పదుల సంఖ్యలో లెటర్లు జారీ అవుతుండడంతో వాటి ద్వారా వందల ట్రాక్టర్ల ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ఈ అక్రమ ఇసుక రవాణాలో అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకంగా ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. వారి ఒత్తిడి మేరకే రెవెన్యూ, పోలీసు అధికారులు చూసిచూడనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇసుక అక్రమ రవాణాదారుల నుండి పెద్ద ఎత్తున ముడుపులు తీసుకున్నారనే విమర్శలు కూడా వెలువెడుతున్నాయి.

ఆన్‌లైన్ రాదు...ఆఫ్ లైన్‌దే జోరు...

నిర్మాణదారులకు అవసరమైన ఇసుక కోసం ముందుగానే ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకోవాలి. బుకింగ్ ఆధారంగా సీరియల్ ప్రకారం బుకింగ్ చేసుకున్న మూడు నాలుగు రోజుల్లోపే ఇసుక వినియోగదారునికి సరఫరా కావాలి. మిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంతాలలో వందలాదిమంది వినియోదారులు ఇసుక కోసం నెల రోజుల క్రితమే బుకింగ్ చేసుకున్న ఇప్పుటి వరకు ఇసుక సరఫరా కాలేదు. ఇసుక సంబంధించిన డబ్బులు కూడా చెల్లించినప్పటికీ నెలల తరబడి ఇసుక రాకపోవడంతో నిర్మాణాలు ఆగిపోయి వినియోదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆన్‌లైన్ ద్వారా ప్రతిరోజు వందలాది ట్రాక్టర్ల ఇసుక రవాణా జరగాల్సినప్పటికీ అది కావటం లేదు. కానీ ఆఫ్‌లైన్‌లో మాత్రం ఇసుక రవాణా కావటంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రోజు కనీసం 10 ట్రాక్టర్లు కూడా ఆన్‌లైన్ బుకింగ్ చేసుకున్న వారికి ఇసుక రాకపోవడంతో నిర్మాణాలు నిలిచిపోయి వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆఫ్‌లైన్‌లో మాత్రం వందలాది ట్రాక్టర్లు ఇసుక రవాణా జరుగుతుండడంతో తప్పని పరిస్థితిలో వినియోగదారులు రెట్టింపు ధరలు చెల్లించి ఇసుకను కొనుగోలు చేస్తున్నారు. కొందరి ఇసుక అక్రమ రవాణాదారులు ఆఫ్‌లైన్ ఇసుకను శివారు ప్రాంతాలలో డంపింగ్ చేసి అదనపు ధరలకు విక్రయిస్తు సొమ్ము చేసుకుంటున్నారు.

ప్రభుత్వ ఆదాయానికి గండి..

ఆన్‌లైన్ ద్వారా ఇసుక సరఫరా చేస్తే ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయం వస్తుంది. కానీ ఆఫ్‌లైన్ ద్వారా ఇసుక రవాణా అవుతుండడం వల్ల ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున గండి పడుతుంది. గత నెల రోజుల నుంచి ఆన్‌లైన్ చేసిన వారికి ఇసుక రాకపోవడంతో ఆన్‌లైన్ బుకింగ్ కూడా తగ్గిపోయింది. రోజుల తరబడి వేచి చూసినా ఇసుక రాకపోవడంతో బుకింగ్ చేసేందుకు వినియోగదారులు ముందుకు రావడం లేదు. అత్యవసర పరిస్థితిలో రెట్టింపు ధరలు వెచ్చించి ఇసుక కొనుగోలు చేయడం వల్ల ఆన్‌లైన్ బుకింగ్ లేక ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది. ఇంత నష్టం జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై అనుమానాలు రేకెత్తుతున్నాయి.



చేగువేరా కుమార్తెకు స్వాగతం పలికిన జూలకంటి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రపంచ విప్లవకారుడు, యూత్ ఐకాన్ చేగువేరా కుమార్తె అలైదా గువేరా, ఆమె మనుమరాలు ఎస్తెఫానియా గువేరాను మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి స్వాగతం పలికారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా ఆదివారం శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో ఆయన సీపీఐ(ఎం), వామపక్ష నేతలతో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.



దుష్ప్రచారాలు నమ్మే పరిస్థితిలో ప్రజలులేరు

- విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-నకిరేకల్

నిజం నిప్పులాంటిదని, ఎవరిని దుష్ప్రచారాలు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జీ. జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో ఆరో వార్డు కౌన్సిలర్ మట్టిపల్లి కవిత వీరందర్‌తో పాటు మరో 300 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పార్టీలో చేరిన వారందరికీ సమ ప్రాధాన్యతను ఇస్తామన్నారు. దేశ ప్రజల ఆకాంక్షతోనే బీఆర్ఎస్ ఉద్భవించిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ దేశ రాజకీయాలలో ప్రకంపనలు సృష్టిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని దేశమంతా ఆచరిస్తుందని తెలిపారు. ప్రధాని మోడీ చేతగానితనం వల్లే దేశంలో చీకటి అలుముకుందని విమర్శించారు. నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నినాదమన్నారు. ఏ మంత్రిని కలిసిన అభివృద్ధి కోసం నిధులు ఇవ్వండి అంటూ అడిగే నిస్వార్థపరుడు చిరుమర్తి అని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో నకిరేకల్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ముసుగు దొంగలతో పార్టీ ప్రతిష్టకు భంగం కలుగుతుందని, అలాంటి వారిని పార్టీ దరిదాపుల్లోకి కూడా రానివ్వదన్నారు. ఎలాంటి తారతమ్యాలు లేకుండా నకిరేకల్ పట్టణాన్ని సమిష్టిగా అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్‌గౌడ్, మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, ఎల్లపురెడ్డి సైదారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సోమయాదగిరి, నాయకులు పెండెం సదానందం పాల్గొన్నారు.

చేగువేరా కుమార్తె డాక్టర్ అలైదా గువేరాను సన్మానించిన మల్లు లక్ష్మీ



నవతెలంగాణ-సూర్యాపేట/నల్లగొండ

ప్రపంచ విప్లవ యోధుడు చేగువేరా కుమార్తె డాక్టర్ అలైదా గువేరా భారత్ పర్యటనలో భాగంగా ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన క్యూబా సంఘీభావ సభలో పాల్గొనేందుకు వచ్చిన సందర్భంగా ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ ఆమెను కలిసి పోచంపల్లి చేనేత చీరను ఆమెకు బహూకరించారు. ఈ సందర్భంగా మల్లు లక్ష్మీ మాట్లాడుతూ అలైదా గువేరా తన తండ్రి చేగువేరా స్ఫూర్తితో సేవ కార్యక్రమాలకు అంకితమై పనిచేస్తుందని అన్నారు. తన తండ్రి అయిన చేగువేరా లాగే నిత్యం ప్రజా సమస్యలపై అధ్యయనం చేస్తూ తండ్రికి తగ్గ సిసలైన వారసురాలుగా పనిచేస్తున్నారని ఆమె కొనియాడారు. కరోనా కష్టకాలంలో అనేక దేశాలలో వైద్య సేవలు అందించారని తెలిపారు. క్యూబా దేశంలో వికలాంగుల పిల్లల కోసం రెండు ఆశ్రమాలు, శరణార్థి పిల్లల కోసం మరో రెండు ఆశ్రమాలు నడుపుతూ అనేకమందికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. తూర్పు క్యూబాలోని రియో కౌటో చుట్టుపక్కల వరదలు ముంచినప్పుడు ఆ ప్రాంతంలో వైద్య సేవలు అందించారని పేర్కొన్నారు. 2008లో తుఫాన్ల వల్ల నాశనమైన యూత్ దీపంలో సహాయకచర్యలో పాల్గొన్నారని గుర్తు చేశారు. నేటి యువత ముఖ్యంగా మహిళలు అలైదా గువేరాను ఆదర్శంగా తీసుకొని పోటీ ప్రపంచంలో అన్ని రంగాల్లో మహిళలు రాణించాలని ఆకాంక్షించారు.

ఆయిల్‌ఫామ్ సాగు దిగుబడిలో అధికలాభాలు



నవతెలంగాణ-అడ్డగూడూర్

ఆయిల్ ఫామ్ సాగు దిగుబడిలో అధిక లాభాలు వస్తాయని తుంగతుర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో అడ్డగూడూరు మండలం లక్ష్మీదేవి కాలువ గ్రామంలో సింగిల్విండో చైర్మెన్ గ్రామ రైతు పొన్నాల వెంకటేశ్వర్లు 14 ఎకరాల భూ విస్తీర్ణ వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫామ్ మొక్కలను వారు నాటి మాట్లాడారు. అనంతరం ఆయిల్‌ఫామ్ సాగుపై రైతులకు అవగాహనా సదస్సును ఏర్పాటు చేసి ఆయిల్ ఫామ్ సాగవలన రైతులకు కలిగే లాభనష్టాలను వివరించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ మూస పద్ధతిలో ఒకే పంటలను పండించకుండా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి తోడ్పడే ఆయిల్‌ఫామ్ లాంటి పంట వైపు మళ్లాలన్నారు. మిగతా పంటలతో పోల్చుకుంటే ఆయిల్‌ఫామ్ సాగులో రసాయన మందుల వాడకం తక్కువ, కూలీల అవసరం ఉండదన్నారు. అడవి పందుల బెడద కూడా ఉండదన్నారు. అలాగే శ్రమ తక్కువగా ఉండి అధిక ఆదాయం వస్తుందన్నారు. మొక్కలు నాటిన నాలుగేండ్ల వరకు అంతర పంటలు వేసుకునే అవకాశం ఉంటుందన్నారు. పండించిన పంట అమ్మకం విషయం కూడా ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ప్రభుత్వరంగ సంస్థ అయిన ఆయిల్‌ఫెడ్ కొనుగోలు చేస్తుందన్నారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేరిన వారిని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్‌ఫెడ్ ఎండి సురేందర్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు లీపిరెడ్డి మెగారెడ్డి, మోత్కూర్ సింగిల్విండో చైర్మెన్ కంచర్ల అశోక్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య, వైస్‌ఎంపీపీ ధైద పురుషోత్తంరెడ్డి, ఎంపీడీఓ చంద్రమౌళి, బీఆర్ఎస్ అడ్డగూడూరు, మోత్కూర్ మండలాల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, పొన్నెబోయిన రమేష్, మండల కో ఆప్షన్ సభ్యులు,మాదాను ఆంథోనీ, గ్రామ సర్పంచ్ నారగోని అంజయ్యగౌడ్, ఎంపీటీసీ చిగుళ్ల ఉపేంద్ర రమేష్, హార్టికల్చర్ అధికారులు, ఆయిల్‌ఫెడ్ సిబ్బంది, వ్యవసాయ అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ లో చేరికలు

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, టెస్కాబ్ రాష్ట్ర వాయిస్ చైర్మెన్,ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గకేంద్రంలో ఆదివారం బీజేపీ, కాంగ్రెస్‌లకు చెందిన బహదూర్‌పేట మాజీ సర్పంచ్ జంపాల దశరథ, మంతపురి మాజీసర్పంచ్ కందుల శంకర్, ఆలేరు మున్సిపాలిటీ 11వ వార్డు బీజేపీ బూత్ అధ్యక్షులు దయ్యాల సంపత్, పెయింటర్ కార్మిక సంఘం అధ్యక్షులు ఫంగకిషన్, బహదూర్‌పేట మాజీ ఉప సర్పంచ్ వట్టిపల్లి మొగిలి మల్లయ్య, అధ్యర్యంలో 1000 మందితో బీఆర్ఎస్‌లో చేరారు. ముందుగా మార్కెట్ కమిటీ కార్యాలయం నుండి భారీ భారీ జనసమీకరణతో కోలాట బృందం, డోళ్లు ఒగ్గు కళాకారులచే డి జె సౌండ్లతో బాణా సంచులు పేల్చుతూ లక్ష్మీ గార్డెన్ వరకు భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్,మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీది రవీందర్, వైస్‌చైర్మెన్‌నాగరాజు, పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య, మోటకొండూరు జెడ్పీటీసీ పళ్ళ వెంకటరెడ్డి, వైస్‌ఎంపీపీ ఇల్లెందుల మల్లేశం,పీఏసీఎస్ డైరెక్టర్ బీ.స కృష్ణంరాజు, కాసగళ్ల అనసూయ, కందులరామన్,పోరెడ్డి శ్రీనివాస్, బైరపాకఇసాక్, జంపాల సత్యనారాయణ, కోటగిరి ఆంజనేయులు,ఆడేపుబాలస్వామి, బేతి రాములు, రాయపురంనర్సింహులు, కందుల శ్రీకాంత్,సీస సత్తయ్య, మైదాము రంగయ్య, పషికాంటి శ్రీనివాస్, తూర్పాటి అబ్బయ్య, గిరిరాజు వెంకటయ్య, కందుల నర్సింగరావు, వట్టిపల్లి మొగిలిమల్లయ్య, బైరిమహేందర్, ఆరె రాములు, పత్తి వెంకటేష్, ముదిగొండ శ్రీకాంత్, జింకల రామకృష్ణ, సుంచుమహేందర్, రాయపురం శ్రీనివాస్,సీస శ్రీను, సీస అనిల్, బిజన మధు, బిజన బాలరాజు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇండ్లు మంజూరు చేయాలి



నవతెలంగాణ-ఆలేరురూరల్

ఇండ్లు లేని పేదలందరికీ 120 గజాల స్థలం కేటాయించడంతో పాటు ఇంటి నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూ.10 లక్షలు మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ కోరారు. ఆదివారం మండలంలోని పటేల్‌గూడెం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మండలంలోని చాలామంది పేదలకు ఇండ్లు లేవన్నారు. అదేవిధంగా పెన్షన్ లేనివారు, ఇండ్లు లేని వారు,రేషన్‌కార్డు లేని వారు అధికసంఖ్యలో ఉన్నారన్నారు. ప్రభుత్వం వీరికి వెంటనే ఇండ్ల వసతులు కల్పించాలని కోరారు. దేశంలో పేదల సంఖ్య పెరుగుతున్నది కుబేరులు మరింత ధనవంతులుగా అంబానీ,ఆదాని దేశంలోనే నెంబర్‌వన్‌గా తయారవుతున్నారు. నిరుపేదల పేదలుగా మారుతున్నారు గతంలో ఉన్నట్టు పేదల బతుకులు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు పొన్నంలక్ష్మయ్య, కొయ్య రమ్య, గ్యార విజయ, సహాయకార్యదర్శి బండ శ్రీనివాస్, సరిత,కవిత, భిక్షపతి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

స్వయంఉపాధి యువతకు ఆదర్శం

నవతెలంగాణ-బొమ్మలరామారం



స్వయంఉపాధిపై యువత దృష్టి సారించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు సూదగాని హరిశంకర్‌గౌడ్ అన్నారు. మండలంలోని చీకటిమామిడి గ్రామంలో గుగులోత్ నర్సింహనాయక్,దీరావత్ లక్ష్మణ్‌నాయక్ లు నూతనంగా ఏర్పాటు చేసిన హార్డ్ వేర్ ఎలక్ట్రికల్ దుకాణాన్ని ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. సరసమైన ధరలకు వస్తువులు అందించి వ్యాపారభివృద్ధిని మరింత పెంపొందించుకోవాలని కోరారు. ముఖ్యంగా యువత స్వతహాగా వ్యాపారం, స్వయం ఉపాధి కల్పించుకోవడం వలన అధిక లాభాలు ఆర్జించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జగ్గర్ల ఆనంద్ గౌడ్,బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు వేముల నరేష్,తుర్కపల్లి మండల అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్,తిమ్మాపూర్ ఎంపీటీసీ శ్రీహరినాయక్, నాయకులు భూక్యా రవీందర్‌నాయక్,రంగా రామాగౌడ్,ఎల్లబోయిన రవిశంకర్, చీర గణేష్, మేకలపాండు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో చదివితే ఉద్యోగం మీ వెంటే

- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బెల్లి యాదయ్య

నవతెలంగాణ-రామన్నపేట

చదువుకు పేదరికం ఆటంకం కాదని, ఆత్మవిశ్వాసంతో చదివితే ఎలాంటి ఉద్యోగమైనా, ఉపాధి అవకాశాలైన సాధించవచ్చని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ప్రముఖ కవి, రచయిత డాక్టర్ బెల్లి యాదయ్య అన్నారు. మండలంలోని మునిపంపుల గ్రామంలో చేగువేర యూత్ ఆధ్వర్యంలో శనివారం పోటీ పరీక్షల అవగాహనా సదస్సు నాయకులు బొడ్డుపల్లి వెంకటేశం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం వేసిన ఉద్యోగాలకు యువత ప్రణాళికా ప్రకారం ఇష్టపడి చదవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగం సాధిస్తే కుటుంబం నిలబడుతుందని,భవిష్యత్ తరాలకు కూడా నాణ్యమైన విద్య అందుతుందన్నారు. చదవాల్సిన సమయంలో చదవకుండా కాలయాపన చేస్తూ యువత తమ జీవితాలను ప్రశ్నార్థకం చేసుకోవద్దన్నారు. చదువే బలమైన ఆస్తి అంబేద్కర్ లాంటి మహనుభావులు పేదరికాన్ని, అసమానతలను ధిక్కరించి శతాబ్దాల కిందే అనేక పట్టాలు పొందారన్నారు. వర్తమాన అంశాలపై, తెలంగాణ చారిత్రక అంశాలపై పట్టు సాధించాలన్నారు. తెలుగు అకాడమి ప్రచురించిన పుస్తకాలను అవపోషణ పట్టాలన్నారు. నిరుద్యోగులు ప్రస్తుత పోటీ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామీణ పేద విద్యార్థులకు



అవగాహనా సదస్సును యువజన సంఘాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పాలిటీ స్టేట్ ఫేం ముత్యాలు మాట్లాడుతూ పోటీపరీక్షల్లో నెగ్గాలంటే సిలబస్‌ను మొదటగా అర్థం చేసుకుని పట్టు సాధించాలని పాలిటీ స్టేట్ ఫేం గంటెపాక ముత్యాలు అన్నారు. ప్రస్తుతం పోటీ పెరగడంతో అభ్యర్థుల సామర్థ్యాలను పరీక్షించడంకోసం ప్రశ్నలు కఠినంగా ఇస్తున్నారన్నారు. నిత్యం దిన పత్రికల్లో వచ్చే వ్యాసాలను అభ్యాసం చేయాలని సూచించారు. కష్టపడి చదివే వారికి తప్పకుండా ఉద్యోగం వస్తుందన్నారు. అనంతకు ముందు అంబేద్కర్, జ్యోతీరావుపూలే చిత్రపటాలకు పూలమాలలేశారు. ఈ కార్యక్రమంలో పరిశోధక విద్యార్థి భూడిద ఉప్పల్, గాదె శోభారాణి, చేగువేర యూత్ కన్వీనర్ మిర్యాల ప్రవీణ్, మేకల జలేందర్, గంటెపాక శివకుమార్, జంపాల దినేష్, భూడిద మధు, గంటెపాక శ్రీకాంత్, ఎండి.ఖలిమొద్దిన్, ఆకుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ

సోమవారం 23 జనవరి 2023

ఆధ్యాత్మిక కేంద్రాల వలన మానసిక ప్రశాంతత

నవతెలంగాణ-చిట్యాలటౌన్



ఆధ్యాత్మిక కేంద్రాల వలన మానసిక ప్రశాంతత సిద్ధిస్తుందని శాసన మండలి ఛైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో నూతనంగా నిర్మించబోయే హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ శంకుస్థాపన కార్యక్రమానికి గుత్తా, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేసి మాట్లాడారు. అయ్యప్ప స్వామి గుడి నిర్మాణం పూర్తి చేయడానికి అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ ఛైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, గుత్తా అమిత్‌రెడ్డి, చిట్యాల మండల బీఆర్ఎస్ పార్టీ నేతలు, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి

నల్లగొండ : చండూరు మున్సిపాలిటీ లో పనిచేస్తున్న వివిధ కేటగిరి ఉద్యోగ కార్మికులందరికీ గత మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెండింగ్ వేతనాల కోసం రెండు రోజులుగా సమ్మె చేస్తున్న చండూరు మున్సిపల్ కార్మికులకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని తెలిపారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలని అనేకసార్లు మున్సిపల్ కమిషనర్‌కు, ఛైర్మెన్‌కు విన్నవించిన బడ్జెట్ లేదని రేపు మాకు ఇస్తామని మూడు నెలలుగా గాలం గడుపుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పీఆర్సీ ప్రకటించి వేతనాలు పెంచితే పెంచిన ఏరియర్స్ కూడా ఇంతవరకు ఇవ్వలేదని తెలిపారు. ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు తక్షణమే స్పందించి మూడు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని, లేనిపక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఆహార భద్రతా చట్టం ద్వారా నిత్యావసర వస్తువులు అందించాలి

•వ్యకాస రాష్ట్ర అధ్యక్షులు జీ.నాగయ్య

నవతెలంగాణ-నకిరేకల్

ఆహారభద్రతచట్టం ద్వారా 16రకాల నిత్యావసర వస్తువులను రేషన్ షాపుల ద్వారా వ్యవసాయ పేదలకు అందించాలని, కేంద్ర ప్రభుత్వం ఆహార సబ్సిడీలపై కోతలు పెట్టాలన్న ఆలోచనను వెంటనే విరమించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జీ.నాగయ్య డిమాండ్ చేశారు. ఆదివారం వ్యవసాయ కార్మిక సంఘం నకిరేకల్ నియోజకవర్గ సమావేశం స్థానిక నర్రా రాఘవరెడ్డి భవన్‌లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చినవెంకులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మోడీ తప్పుడు విధానాల వల్ల నిత్యవసర వస్తువుల ధరలు అడ్డు అదుపు లేకుండా విపరీతంగా పెరుగుతున్నాయని, వాటిని అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర



ప్రభుత్వాలు విఫలమయ్యారని విమర్శించారు. అర్హులైన యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పి కేంద్రంలో బీజేపీ మోడీ అధికారంలోకి వచ్చి ఎనిమిదేళ్లు గడుస్తున్నా కొత్త ఉద్యోగాలు కల్పించకపోగా ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేస్తూ యువతకు ఉపాధి లేకుండా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర చట్టం తెచ్చి రైతుల రుణాలన్నీ మాఫీ చేయాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ చేయాలని ఆలోచన వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. రైతులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 5న జరిగే చలో ఢిల్లీకి వేలాదిమంది రైతులు కార్మికులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లాప్రధాన కార్యదర్శి నారిఐలయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, నకిరేకల్, చిట్యాల, శాలిగౌరారం మండల కార్యదర్శులు సాకుంట్ల నర్సింహ్మా, మెట్లు పరమేశ్, మక్క బుచ్చిరాములు, నాయకులు పుట్ట సత్తయ్య, గోలి ఎల్లయ్య, జిల్లా రత్నం, కవిత, బుచ్చమ్మ పాల్గొన్నారు.

24న కలెక్టరేట్ వద్ద ధర్నా

•కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడగు నాగార్జున

నవతెలంగాణ-నల్లగొండ

దళిత బంధు కోసం 2022-23 ఏడాదికి గాను కేటాయించిన 17,700 కోట్ల రూపాయలు తక్షణమే విడుదల చేయాలని ఈనెల 24న నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు. కేవీపీఎస్ నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను అధ్యక్షతన ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సంధ్భంగా నాగార్జున మాట్లాడుతూ ప్రభుత్వం మొదట ప్రకటించిన విధంగా 1500 కుటుంబాలకు దళిత బంధు ఇవ్వాలని, రాజకీయ జోక్యం లేకుండా అధికారుల ద్వారా అర్హులను పారదర్శకంగా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. జనవరి 24న జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. ధర్నా అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేయనున్నట్టు తెలిపారు. జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు గణతంత్ర దినోత్సవం సందర్భంగా మనువాదం రాజ్యాంగం అనే అంశంపై ఎస్ఎంహెచ్ హాస్టల్స్ జూనియర్ డిగ్రీ కళాశాలలు, జిల్లా మండల



కేంద్రాల దళిత వాడల్లో సెమినార్లు నిర్వహించాలన్నారు. మనువాద ప్రమాదంగురించి రాజ్యాంగ రక్షణ గురించి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. జనవరి 23న రాష్ట్రంలో పెరుగుతున్న మతోన్మాద ఉద్రిక్తతలు హేతువాదులు నాస్తిక వాదులు అభ్యుదయ శక్తుల పైన జరుగుతున్న దాడులను ఖండిస్తూ భావ ప్రకటన స్వేచ్ఛ పరిరక్షణ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమలో మానవహారాలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెమిడాల పరిషరాములు, కోడిరెక్క రాధిక, జిల్లా ఆఫీసు బేరర్స్ గాదే నరసింహ, బొల్లు రవీందర్, పెరికే విజయకుమార్, కోడి రెక్క మల్లన్న, జిల్లా కమిటీ సభ్యులు ఒంటెపాక కృష్ణ, చిలుముల రామస్వామి, దండూ రవి, తేలగమల్ల మాధవి దేవరకొండ, మల్లెపల్లి కృష్ణ, బొల్లంపల్లి రవి, బిక్షం, అంజి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

•సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-చిట్యాల

ప్రయాణికులకు, వాహనాలకు ప్రమాదకరంగా గుంటలు పడిన పిట్టంపల్లి గ్రామ రోడ్డును వెంటనే మరమ్మతులు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, చిట్యాల రూరల్ మండల కార్యదర్శి అరూరి శీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలం వెలిమినేడు జాతీయ రహదారి నుండి పిట్టంపల్లి గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డుపై ఆదివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిట్టంపల్లి రోడ్డు ఇండస్ట్రీయల్ ఏరియా కావటం వల్ల నిత్యం బారీ వాహనాల రద్దీ ఎక్కువగా ఉండి, రోడ్ మీద పెద్ద పెద్ద గుంటలు పడి ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురౌతున్నాయనిన్నారు. హిండిస్, ఎంపీయల్, నోస్ ల్యాబ్, మీనాక్షి, ఓస్టర్ వంటి పరిశ్రమలు ఉండటమే కాకుండా బడా పారిశ్రామిక వేత్త , రాజ్యసభ సభ్యులు పార్థసారథిరెడ్డి వంటి యాజమాన్యాలు ఉన్న ఈ రోడ్డు దుస్థితి ఇలా ఉండటం విచారకరమన్నారు. ఈ రోడ్డును మరమ్మతులు చేయటమే కాకుండా వెడల్పు చేసి, బొంగోనిచెర్వు, పిట్టంపల్లి మీదుగా చిన్నకాపర్తి గ్రామం వరకు బీటీ రోడ్డు వేసి ప్రజల ప్రయాణ సౌకర్యాలు కల్పించాలని కోరారు. వెంటనే రోడ్డు పనులు పూర్తి చేయకపోతే రాజకీయాలకు అతీతంగా పార్టీ ఆధ్వర్యంలో ప్రజలందరినీ సమీకరించి పాదయాత్ర, పోరుబాట కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల పార్టీ నాయకులు మెట్టు నర్సింహ, మెట్టు పరమేష్, మహిళా సంఘం నాయకురాలు కందుల అనిత, వివిధ ప్రజా సంఘాల నాయకులు మెట్టు మల్లేష్, బాతరాజు గోపాల్, మేడి చంద్రయ్య, బలరాం, ఇస్తారి, లాలు తదితరులు పాల్గొన్నారు.

దళిత, గిరిజన చట్టాలతో ముద్రించిన క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-హాలియా



సమాజంలో తరతరాలుగా వస్తున్న అంతరాలు తొలగిపోయి ఆర్థికంగా సామాజికంగా ప్రజలందరూ అభివృద్ధి చెందినప్పుడే ఈ సమాజం ముందుకు పోతుందని కేవీపీఎస్ దళిత గిరిజన చట్టాలతో డైరీ, క్యాలెండర్ తీసుకరావడం జరిగిందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను అన్నారు. ఆదివారం హాలియాలో కేవీపీఎస్ డైరీ, క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రపంచ చరిత్ర గతిని మార్చిన మార్క్స్ జీవిత లక్ష్యమైన దోపిడీ లేని సమాజాన్ని ప్రపంచంలో ఎక్కడా లేని దుర్మార్గమైన కుల వ్యవస్థను రూపుమాపడానికి తమ సర్వస్వం త్యాగం చేసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మార్గదర్శకంలో సామాజిక ఉద్యమాలు ముందుకు సాగాలన్నారు. నేడు దేశంలో మనోభావాల పేరిట మనుషుల పైన జరుగుతున్న దాడులు దౌర్జన్యాలు ప్రజల ప్రశాంతతను దెబ్బతీస్తాయని చెప్పారు. రెచ్చగొట్టడం విద్వేషాలు రగిలించడం ఎవరు చేసినా తప్పేనని ఆయన అన్నారు. సామాజిక ప్రజాస్వామిక హక్కులు అనేకం మన దేశ రాజ్యాంగం కల్పించిందని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. గత 15 ఏళ్లుగా కేవీపీఎస్ ముద్రిస్తున్న డైరీ మహనీయుల జీవిత చరిత్రలతో పాటు అనేక చట్టాలు జీవోలు పొందుపరచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దైద శ్రీను, జిల్లా కమిటీ సభ్యులు దొంతల నాగార్జున, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కుర్ర శంకర్‌నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్, గిరిజన సంఘం జిల్లా నాయకులు నరేష్‌నాయక్, కేవీపీఎస్ నాయకులు కేతేపల్లి మురళి, షాకీర్, నల్లగంతుల నాగరాజు, పెరిక నాగరాజు, కంభంపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే అర్చకులకు, రైతాంగానికి ఆదరణ

•మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

బీఆర్ఎస్ హయాంలోనే అర్చకులకు, రైతాంగానికి ఆదరణ, గౌరవం పెరిగిందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండలోని టీటీడీ కళ్యాణ మండపంలో శోభకృత్ నామ సంవత్సరానికి గాను 18 వ పంచాంగంతో పాటు పుష్కర పంచాంగాన్ని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ఒకప్పుడు అర్చకులకు, గ్రామాల్లో వ్యవసాయం చేసి వారికి పిల్లను ఇవ్వాలంటేనే భయపడే రోజులు ఉండేవని, కేసీఆర్ తీసుకువచ్చిన పథకాలు, విప్లవాత్మక మార్పుల వలన విదేశాల్లో ఉన్న అర్చకులు స్వదేశానికి వస్తుండటం, ఐటీ ఉద్యోగులు సైతం తమ ఉద్యోగాన్ని వదిలేసి తమ గ్రామాలలో వ్యవసాయం



చేసుకోవడానికి వస్తున్నారన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ మందర సైదిరెడ్డి, దైవజ్ఞ శర్మ, మోహన్‌శర్మ అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉపేంద్ర శర్మ, అర్చక ఉద్యోగ సంఘం అధ్యక్షులు కృష్ణమాచార్యులు, బీఆర్ఎస్ నాయకులు సుంకసుంకరీ మల్లేష్‌గౌడ్, యామ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ అనేది భిక్ష కాదు... ఉద్యోగుల హక్కు

•ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



నవతెలంగాణ-నకిరేకల్

భారత రాజ్యాంగం ప్రకారం ఉద్యోగుల పెన్షన్ భిక్ష కాదని అది వారి హక్కు అని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆడిటోరియంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా ద్వితీయ మహాసభలు జిల్లా అధ్యక్షులు కుంభం సత్తిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. అంతకుముందు జాతీయ పతాకాన్ని నకిరేకల్ డివిజన్ సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు బిచినేపల్లి ప్రకాశరావు, పి విద్యాసాగర్ రెడ్డి తాప్రా ఉద్యమ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల హక్కులను కాలరాస్తూ పాత పెన్షన్ విధానాన్ని రద్దుచేసి సిపిఎస్ విధానాన్ని ప్రవేశపెట్టి ఉద్యోగులకు భద్రత లేకుండా చేసిందన్నారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తూ రాజస్థాన్, చత్తీస్గడ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలు శాసనసభలలో తీర్మానించిన కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటుందన్నారు. కేంద్రం వెంటనే పీఎఫ్ఆర్‌డీఏ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ, పెన్షనర్స్, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం లాభాలు ఆర్జించే పబ్లిక్ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా ప్రయివేటీకరణ చేస్తూ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలను తొలగించే కార్పొరేట్ సంస్థలకు వత్తాసు పలుకుతుందని విమర్శించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీలకు చెల్లిస్తున్న వేతనంపై పన్ను లేదు కానీ పెన్షనర్లకు చెల్లిస్తున్న జీవన భృతిపై, పెన్షన్ పై ఆదాయపు పన్ను వసూలు చేయడం దారుణమన్నారు. స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నకిరేకల్ పట్టణ కేంద్రంలో పెన్షనర్ల సంఘ భవనం కోసం రెండు గుంటల స్థల ఇప్పిస్తానని భవన నిర్మాణానికి తన వంతుగా రూ. 10 లక్షలు విరాళం ఇస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర అభివృద్ధిలో ఉద్యోగులు, పెన్షనర్లు సహకరించాలని కోరారు. తాప్రా రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి కృష్ణమూర్తి మాట్లాడుతూ పెన్షనర్లకు ప్రతి నెల ఒకటవ తేదీన పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. హెల్త్ స్కీం క్యాష్ లెస్ ట్రీట్మెంట్ కార్పొరేట్ ప్రయివేట్ ఆస్పత్రుల్లో అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వెల్నెస్ సెంటర్లు ఇల్ నెస్ సెంటర్లుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. 11వ పిఆర్సి సిఫారసుల ప్రకారం కనీస డెత్ రిలీజ్ రూ. 30 వేలు లేదా ఒక నెల పెన్షన్ ఏది ఎక్కువైతే అది అమలుకు జీవో విడుదల చేయాలని, మెడికల్ రియంబర్ సిమెంట్ మొత్తాన్ని రూ. 5 లక్షలకు పెంచాలని, ఈపిఎస్ పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ. 9 వేలు చెల్లించాలని, కమ్యూటేషన్ రికవరీ 12/ 9 సంవత్సరాలకు తగ్గించాలని కోరారు.అంతకుముందు మహాసభల నిర్వాహక గౌరవాధ్యక్షుడు యానాల కృష్ణారెడ్డి స్వాగత ఉపన్యాసం చేయగా, ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అబ్దుల్ ఖాదర్ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి కార్యాలయం డిప్యూటీ డైరెక్టర్ ఎస్. వెంకన్న గౌడ్, టాప్రా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మచ్చ రంగయ్య, నకిరేకల్ ఎస్ టి ఓ ఎం. పని భూషణ్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాల వెంకటేశం, జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి, యాదాద్రి భువనగిరి తాప్రా జిల్లా అధ్యక్షులు దాసరి అంజయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ అరుణ, నకిరేకల్ డివిజన్ అధ్యక్షుడు చాపల అంజిరెడ్డి, ప్రతినిధులు కోడి మల్లయ్య పట్టేటి కృష్ణయ్య పాల్గొన్నారు.

ప్రింటింగ్ ప్రెస్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ ప్రింటింగ్ ప్రెస్ యజమానుల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక మిల్లర్స్ అసోసియేషన్‌లో సమావేశం నిర్వహించారు. అధ్యక్షులుగా కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, ప్రధాన కార్యదర్శిగా కర్నాటి విశ్వనాథ్, కోశాధికారిగా దొంగరి రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ప్రింటింగ్ ప్రెస్ యజమానుల సమస్యల పరిష్కారానికి, డీటీపీ యజమానుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, సంఘ అభివృద్ధికి పాటుపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రింటింగ్ ప్రెస్ యజమానులు కోడి జనార్ధన్, మామిడాల ఉపేందర్, తుమురుగో టీ.చంద్రమౌళి, జంజిరాల ఈదయ, సత్యం, విజయ్‌కుమార్, యాదగిరి, లోకనాథం, శ్రీనివాస్, అశోక్, మిద్దెల శీను, తుప్పతి యాదగిరి, కొట్టే కొండల్, ఈశ్వర్, మురళి, ఆంజనేయులు, అంజయ్య, శ్రీనివాస్‌రెడ్డి, కుర్షిత్ సోమలింగం, శ్రీను, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తువ్యక్తి మృత దేహం లభ్యం

•సంఘటన స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ నరసింహారెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి తగలబెట్టిన సంఘటన ఆదివారం మండల పరిధిలోని చెరువుగట్టు గ్రామ శివారులో జరిగింది. చెరువుగట్టు గ్రామపంచాయతీ పంచాయతీ కార్యదర్శి ముప్పారపు కిరణ్‌కుమార్ ఫిర్యాదు మేరకు నార్కట్‌పల్లి సిఐ శివరాంరెడ్డి, ఎస్సై బోడిగే రామకృష్ణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. చెరువుగట్టు గ్రామ శివారులో గల మోటే లక్ష్మయ్య పత్తి చేను వెనుక భాగంలో 96 నెంబరు గల ఖాళీ ప్లాట్‌లో కాలిన శవం ఉందని ఆ గ్రామ సర్పంచ్ మల్గా బాలకృష్ణ ఉదయం ఏడు గంటల సమయంలో పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్‌కు సమాచారం ఇచ్చారు. ఆ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్ పోలీసులకు సమాచారం అందించడంతో.. స్థానిక సీఐ కే.శివరాంరెడ్డి ఎస్సై బోడిగే రామకృష్ణ గౌడ్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా .. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు మగ వ్యక్తి వయసు సుమారు 30 నుండి 35 సంవత్సరాల ఉన్న గుర్తు తెలియని వ్యక్తిని హత్య చేసి గడ్డి, కంపా వేసి మృతదేహంను గుర్తుపట్టకుండా కాల్చి వేశారు. శవం శరీరంపై బ్లూ కలర్ నైట్ పాయింట్, రెడ్ కలర్ టీ షర్ట్ దానిపై బ్రౌన్ కలర్ గీతాలు కలిగి ఉన్నాయి. పెట్రోల్, కిరోసిన్ ఉపయోగించి గడ్డి కంప వేసి, తగలబెట్టడంతో తలభాగము వెంట్రుకలు ముఖము, చాతి భాగము నడుము పై భాగం రెండు చేతులు , పూర్తిస్థాయిలో కాలిపోయాయి. చనిపోయిన వ్యక్తి ఆధారాలు ఏమి కూడా లభించలేదు. మృతదేహాన్ని నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ బోడిగే రామకృష్ణగౌడ్ తెలిపారు. మృతదేహం వివరాలు తెలిసిన వారు బీ.రామకృష్ణ (ఎస్ఐ) నార్కట్‌పల్లి 9440795635, కే.శివ రామ్‌రెడ్డి (సీఐ) నార్కట్‌పల్లి 9440795610ను తెలిజేయాలన్నారు.

సంఘటన స్థలాన్ని పరిశీలించిన నల్లగొండ డిఎస్పీ నరసింహారెడ్డి



సంఘటన స్థలాన్ని నల్లగొండ డీఎస్పీ నర్సింహారెడ్డి, క్లూస్ టీం చేరుకొని హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించారు. అమావాస్య.. జనసంచారం ఉన్నప్పటికీ.. అమావాస్య కావడంతో శనివారం రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు వేలాదిగా చెరువుగట్టులో గల శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయానికి వచ్చారు. ఆలయ ప్రాంగణంతో పాటు చెరువుగట్టు పరిసర ప్రాంతాలంతా భక్తులతో కిటకిటలాడింది. అయినప్పటికీ గట్టు సమీపాన ఈ హత్య జరగడంపై శవాన్ని తగలబెట్టడం చర్చనీయాంశంగా మారింది. వేరే చోట హత్య చేసి ఈ ప్రాంతానికి తీసుకువచ్చి పెట్రోల్ కిరోసిన్ పోసి తగలబెట్టి ఉంటారని చర్చ జరుగుతుంది.

వేముల వీరేశం నర్సింహకు నివాళులు

నార్కట్ పల్లి : శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి చెర్వుగట్టు ఆలయ మాజీ ఛైర్మన్ ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన నల్ల వెంకన్న తండ్రి నల్ల నర్సింహ అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి ఆదివారం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ...పూలమాల లు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు . ఈ కార్యక్రమంలో. వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి గౌడ్, షాపల్లి మాజీ సర్పంచ్ స్వామి గౌడ్ నాయకులు గాయం శ్యాంసుందర్ రెడ్డి, రేగట్టె రాజశేఖర్ రెడ్డి, నాంపల్లి శ్రీనివాస్, మాదాసు నరసింహ , శంకర్ తదితరులు పాల్గొన్నారు.

భర్త ఆశయ సాధన కోసం...

•కన్నీళ్లు దిగమింగుకొని పరీక్షకు హాజరు

నవతెలంగాణ-మిర్యాలగూడ



భర్త ఆశయ సాధన కోసం ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నానని భానోతు మంగా తెలిపారు. టీఎస్పీఎస్సీ ఏఈఈ పోస్టులకు నిర్వహించిన పరీక్షలకు ఆదివారం ఆమె కన్నీళ్లు దిగముందుకొని హాజరైంది. మండలంలోని దుబ్బ తండకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు హరిబాబు ఈనెల 18న ఖమ్మంలో జరిగే ఆ పార్టీ బహిరంగ సభకు వెళుతూ మార్గమధ్యంలో బీపీ పెరిగి అస్వసత గురై చికిత్స పొందుతూ రెండు రోజుల క్రితం మృతి చెందాడు. తాను ఉన్నత చదువులు చదివినప్పటికీ సామాజిక సేవ చేయాలన్న లక్ష్యంతో బీఆర్ఎస్ పార్టీలో చేరి పేద ప్రజలకు సేవ చేస్తున్నారు. అతని తల్లి అంజమ్మ సర్పంచ్‌గా కొనసాగుతున్నారు. కాగా భర్త చనిపోయి రెండు రోజులు కాకపోయినప్పటికీ తన భర్త ఆశయ సాధన కోసం కన్నీళ్లు దిగమింగుకొని ఆదివారం జరిగిన పరీక్షకు బానోతు మంగ హాజరైంది. బీటెక్‌లో ఈఈఈ పూర్తి చేసిన ఆమె ఉద్యోగం సాధించాలని గత కొన్నాళ్లుగా పరీక్షకు ప్రిపేర్ అవుతుంది. ఎలాగైనా ఉద్యోగం సాధించి తన భర్త ఆశయాలను సాధిస్తానని మంగా తెలిపారు.

'దిలేర్'లో అద్భుత సాహిత్యం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



కవి స్కై బాబా రచించిన దిలేర్ సహతోపమైన రచన అని కవి, దర్శకులు ఉడుగుల వేణు అన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని యూటీఎఫ్ భవన్‌లో స్కై బాబా రచించిన దిలేర్ కవిత పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దిలే ర్ అద్భుతమైన సాహిత్యమని ప్రశంసించారు. తన జాతి బాధ, దుఃఖం గూర్చి కవిత్వం రూపంలో వివరించిన తీరు అద్భుతంగా ఉందన్నారు. అనంతరం పలువురు కవులు, రచయితలు మాట్లాడుతూ స్కైలాబ్ కవితలు, నవలలు ప్రత్యేకంగా ఉంటాయని, రచనలు ప్రతి ఒక్కరిని కదిలించే విధంగా ఉన్నాయని ప్రశంసించారు. తెలంగాణ నుండి కవులు, రచయితలు ఇంకా పుట్టుక రావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కవి విమర్శకులు మోత్కూరు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు కవులు, కథకులు, విమర్శకులు, బహుజన ఉద్యమకారులు డాక్టర్ జిలకర శ్రీనివాస్, డాక్టర్ పగడాల నాగేందర్, అంబటి వెంకన్న, మచ్చ దేవేందర్, ఉదరి వెంకటేశం, దాసోజు లలిత, పుస్తక రచయిత స్కై బాబా, న్యాయవాదులు మహమ్మద్ నజీరుద్దీన్, భీమ అర్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అఖిలభారత కిసాన్ ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయండి

నవతెలంగాణ-నల్లగొండ



కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, విద్యుత్ సంస్కరణల చట్టాన్ని ఉపసంహరించుకోవాలని జనవరి 26న దేశవ్యాప్తంగా, నియోజకవర్గ కేంద్రాల్లో జరిగే రైతు ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, జిల్లా సహకార బ్యాంకు మాజీ వైస్ ఛైర్మెన్ సయ్యద్ హాశం పిలుపునిచ్చారు. ఆదివారం ట్రాక్టర్ ర్యాలీ జయప్రదం కోసం నల్లగొండ పట్టణ ప్రజా సంఘాల సమావేశం దొడ్డి కోమరయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా హాశమ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలని, రైతు పండించిన పంటలకు మద్దతు ధర చట్టం పార్లమెంటులో చేయాలన్నారు. ఒకేసారి రుణమాఫీ చేయాలని, రుణమాఫీ వడ్డీ భారాన్ని ప్రభుత్వం భరించాలని డిమాండ్ చేశారు. రైతు ఆత్మహత్యలు నివారణ చర్యలు చేపట్టాలని, పంట రుణపరిమితిని పెంచి రైతులకు ఇవ్వాలన్నారు. అదేవిధంగా పత్తికి మద్దతు ధర రూ.15 వేలు చెల్లించాలని, ధరణి భూ సమస్యలు రికార్డులో తప్పులను సరిచేసి పాస్ పుస్తకాలు ఇవ్వాలని, 50 సంవత్సరాల నిండిన రైతులకు నెలకు 5వేల రూపాయల పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఎండీ.సలీమ్, దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, అద్దంకి నర్సింహ, కుంభం కృష్ణారెడ్డి, పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి, దండెంపల్లి సరోజ, భూతం అరుణ, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి, గాదె నర్సింహ, నరేష్ రుద్రాక్ష యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి



•సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య

నవతెలంగాణ-మర్రిగూడ

గ్రామపంచాయతీ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. వట్టిపల్లి హనుమంతు అధ్యక్షతన ఆదివారం మర్రిగూడ మండల కేంద్రంలో సీఐటీయూ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, వర్కర్స్‌కి 26 వేల కనీస వేతనం చెల్లించాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలు కల్పించి, వేతనాలు నేరుగా కార్మికుల అకౌంట్లో జమ అయ్యే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేతనాలు సెక్రెటరీ ఖాతాలో పడితే వర్కర్స్ తీసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు. కార్మికులకు పోస్టర్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వంపు ముత్తమ్మ, పెరుమాండ్ల మంజుల, గిరి అలివేలు, ఊరి పక్క వెంకటయ్య, ఆవుల ముత్తయ్య, కటికల భారతమ్మ, పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

విద్యా, వైద్య రంగానికి నిధులు పెంచాలని సంతకాల సేకరణ

నవతెలంగాణ-నకిరేకల్



తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ లో విద్యా రంగానికి 10శాతం, వైద్య రంగానికి ఆరు శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం నకిరేకల్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే విస్తృత ప్రజానీకానికి నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందాలన్నారు. విద్య వైద్యం రెండు ప్రభుత్వ ఆధీనంలో ఉన్నప్పుడే సాధ్యమవుతుందన్నారు. రాబోయే కేంద్ర బడ్జెట్‌లో 1964 -66 నియమించిన కొఠారి కమిషన్ సిఫారసు ప్రకారం విద్యారంగానికి 10 శాతం, వైద్య, ఆరోగ్య రంగానికి ఆరు శాతం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా నాయకులు పెరుమాళ్ళ వెంకటేశం, ఎడ్ల సైదులు, యాట మధుసూదన్‌రెడ్డి, పౌర స్పందన వేదిక జిల్లా అధ్యక్షులు పాల్వాయి అంజిరెడ్డి, జిల్లా కార్యదర్శి పీ. రమణారెడ్డి, కోశాధికారి వాణిశ్రీ, సీహెచ్ సోమయ్య, బొజ్జ వేణు, రఫీ, కంబాలపల్లి శ్రీనివాస్, రాకేష్, జయసాగర్, అల్లం శంకర్ పాల్గొన్నారు.

అనాథ పిల్లల సంక్షేమం కోసం చర్యలు తీసుకోవాలి



•ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-నల్లగొండ

అనాథ పిల్లల సంక్షేమం, సంరక్షణ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మహాజన సోషలిస్టు పార్టీ, ఎమ్మార్పీఎస్ నాయకులు బకరం శ్రీనివాస్ మాదిగ కోరారు. ఈ మేరకు అనాథల హక్కుల కోసం మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆదివారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాథ పిల్లల సంక్షేమ, సంరక్షణ కోసం గతంలో సీఎం కేసీఆర్ హామీలను ఇచ్చారని, అనాథలను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. విద్యా ఉద్యోగం, ఉపాధి, సంక్షేమం, సంరక్షణతో పాటు అనాథ పిల్లలకు గుర్తింపు స్మార్టు కార్డులు, రెసిడెన్షియల్ గురుకులాల్లో విద్యను అందివ్వాలని కోరారు. అనాథలకు ప్రత్యేకంగా రిజర్వేషన్లు కల్పించి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని వారన్నారు. కార్యచరణలో భాగంగా అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజాసంఘాల నాయకులతో నల్లగొండ జిల్లా కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా అధ్యక్షురాలు కూరుపాటి కమలమ్మ, ఎమ్మెస్పీ కనగల్ మండల ఇన్‌చార్జి, నల్లగొండ పట్టణ కన్వీనర్ మాసారం వెంకన్న, బకరం లింగస్వామి, బొజ్జ ఉపేందర్, బొజ్జ నవీన్, బొజ్జ సైదులు, అవతార్, విజయ్, కత్తుల నవీన్, కత్తుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జనరల్ బాడీ సమావేశం

నవతెలంగాణ -చండూర్

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నేడు జనరల్ బాడీ సమావేశం నిర్వహించినట్లు ఎంపీడీవో యాకూబ్ నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీపీ పల్లె కళ్యాణి రవికుమార్ అధ్యక్షతన జరిగినట్లు తెలిపారు. మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయం పాటించి పూర్తి సమాచారంతో, సకాలంలో హాజరు కావాలని తెలిపారు.


అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
సోమవారం 23 జనవరి 2023

బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులుగా సైదులు

నవతెలంగాణ-చివ్వెంల



బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులుగా బండమీది చందుపట్ల గ్రామానికి చెందిన ఇటుకుల సైదులును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఇటుకల సైదులు ఆదివారం మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన తెలం గాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్‌గౌడ్ ,రాష్ట్ర యువజన అధ్యక్షులు మట్ట రాజు యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు భయ ముక్కంటి యాదవ్‌తో పాటు బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర నాయకులు ఉమ్మడి నల్లగొండ జిల్లా బీసీ సంఘం నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

బ్రహ్మోత్సవాలకు రావాలని మంత్రి, ఎమ్మెల్యేకు ఆహ్వానం

నవతెలంగాణ-అర్వపల్లి



ఫిబ్రవరి ఒకటి నుండి ప్రారంభం కానున్న అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం ఆహ్వాన పత్రికలను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌లకు జెడ్పీటీసీ దావుల వీర ప్రసాద్ యాదవ్, ఆలయ చైర్మెన్ చిల్లంచర్ల విద్యాసాగర్ ఆహ్వానపత్రికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కనుకు శ్రీనివాస్, పులిచర్ల ప్రభాకర్, ప్రభు, అర్చకులు రాంబాబు, ఆనంద దీక్షిత్ పాల్గొన్నారు.

బహుజన సమాజాన్ని రక్షించుకోవడమే లక్ష్యం

నవతెలంగాణ-తుంగతుర్తి



సమాజంలో అధిక శాతం ఉన్న బహుజనులకు రాజ్యాధికారం దక్కేలా,బహుజన సమాజాన్ని రక్షించుకోవడమే బహుజన వాలంటరీ ఫోర్స్(బి.వి.ఎఫ్)యొక్క లక్ష్యం అని బి వి ఎఫ్ రాష్ట్ర కోకన్వీనర్ బాబు నాయక్ అన్నారు.ఆదివారం తుంగతుర్తి మండల కేంద్రంలో బీఎస్పీ నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు కమటం శోభా భాయ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై, బివిఎఫ్ తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ గా గుండ్లపల్లి నవీన్ కుమార్,మహిళా కన్వీనర్ గా వీర్ల అనూషను నియమించారు. ఈ మేరకు సమాజంలో అధిక శాతం ఉన్న బహుజనులకు రాజ్యాధికారం దక్కేలా పోరాడాలని బివిఎఫ్ సభ్యులకు పిలుపునిచ్చారు.బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ బివిఎఫ్ కమిటీలు వేస్తున్నామని తెలిపారు.ఇప్పటికే తెలంగాణలో సగానికి పైగా జిల్లాలలో బివిఎఫ్ నిర్మాణం చేశామని అన్నారు.బహుజనులు అన్ని రంగాల్లో ముందంజలో ఉండేలా ఐక్యమత్యంగా కృషి చేయడమే బివిఎఫ్ ప్రధాన ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ బొడ్డు కిరణ్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బుడిగ మల్లేష్ యాదవ్,ఉపాధ్యక్షులు పిడమర్తి దశరథ, మండల నాయకులు కొండగడుపుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి ఒకటిన ఐఎఫ్‌టీయూ కార్మిక సదస్సు

నవతెలంగాణ-మద్దిరాల

ఫిబ్రవరి 1న కార్మిక చట్టాలు -సంక్షేమ పథకాలు అమలుకై తిరుమలగిరి పట్టణంలో జరిగే జిల్లా కార్మిక సదస్సును జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు ఈర్లాల వెంకన్న పిలుపునిచ్చారు.ఆదివారం మండల కేంద్రంలో సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో నాయకులు బుర్గుల పాపయ్య, బొంకూరి కృష్ణ,రవి, శంభయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానం తీసుకురావాలని మాదిగ ఉద్యోగుల సంఘంజిల్లా అధ్యక్షుడు చల్లగుండ్ల సోమన్న మాదిగ కోరారు.ఆదివారం రాష్ట్ర కార్యవర్గ సమావేశం మాదిగ దండోరా కార్యాలయం పార్సి గుట్ట హైదరాబాదులో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వ్యవస్థాపక అధ్యక్షులు మన శ్రీ మందకృష్ణ ఎం.ఈ.ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు మాదిగ హాజరయ్యారు.ఈ సందర్భంగా సోమన్నమాదిగ మాట్లాడారు.సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానం తీసుకురావాలని, ప్రమోషన్ బదిలీల్లో పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు.పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ, డీఏ బకాయిలు విడుదల చేయాలని కోరారు.317 జీవోల కింద బదిలీ అయిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు స్థానికత ఆధారంగా సొంత జిల్లాలకు బదిలీలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జాతీయ వర్కింగ్ అధ్యక్షులు డాక్టర్ ఎం.కృష్ణయ్య, మాదిగ జాతీయ ఉపాధ్యక్షులు కందికంటి అంజయ్య మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేపట్టి యాదగిరి, ఉపాధ్యక్షులు కందికంటి అంజయ్య మాదిగ, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గొల్లపట్ల కృష్ణ మాదిగ, ఉపాధ్యక్షులు బి.ప్రభాకర్‌మాదిగ, ఉపేందర్‌మాదిగ, జానయ్యమాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీ అమలు చేయాలని వినతి

నవతెలంగాణ-అర్వపల్లి

సూర్యాపేట జిల్లా జేఏసీ భాషా ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో 2017 ప్రపంచ తెలుగు భాషా మహాసభలో పండిట్లను స్కూల్ అసిస్టెంట్లుగా మారుస్తానని చెప్పిన హామీని బదిలీలలో ప్రమోషన్లు ఇవ్వాలని కోరుతూ కార్యాలయంలో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ కలిసి సూర్యాపేట జిల్లా భాషోపాధ్యాయుల జేఏసీ తరపున వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఎస్ఎల్‌టీఏ జిల్లా అధ్యక్షులు శీల అవిలేను, రాష్ట్ర బాధ్యులు కే.వీరన్న, జిల్లా కమిటీ సభ్యులు జే.సుధాకర్, సీహెచ్.రవి, పి.వెంకన్న, ఎం.సైదులు, ఆర్.ప్రభాకర్, వి.రవీందర్,మధు, టీఎస్ఆర్‌యూ పీపీ జిల్లా అధ్యక్షులు టి.రామ్మూర్తి, జిల్లా బాధ్యులు సీహెచ్.ప్రదీప్‌కుమార్,కే మధు,టీఆర్‌యూయూపీపీ జిల్లా బాధ్యులు వి.బాలయ్య,ఆంజనేయులు, ఏ.లింగయ్య ఉన్నారు.

సాంస్కృతిక వైభవానికి సంగీతం, నాట్యకళలు ప్రతీకలు

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రాచీన కాలం నుండి భారతదేశం సంగీతం, కళలకు, కళాకారులకు పుట్టినిల్లు అని బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో శ్రీ వాగ్దేవి వాద్య సంగీత కళా నృత్య సంస్కృతి సంస్థ ఆధ్వర్యంలో సంగీతం నాట్యంతో పాటు పలు కళా రంగాల్లో విశేషం ప్రతిభ కనబరుస్తున్న కళాకారులకు నాట్య నటరాజను శివ నంది అవార్డుల ప్రధానోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం అవును కళాకారులకు పెద్దపీట వేసిందన్నారు. కళలతో ప్రజలను చైతన్య పరచాలన్నారు . కళాకారుల ప్రతిభను గుర్తించి ఈ సంస్థ అవార్డులను ప్రదానం చేయడం అభినందనీయమన్నారు. కళాకారులకు తన సహకారం అందిస్తానన్నారు. కాగా వరంగల్, కడప, హైదరాబాద్,కమ్మం, సూర్యాపేట కోదాడ తోపాటు పలు ప్రాంతాల నుండి కళాకారులు తమ ప్రదర్శన లు ఇచ్చి ఆకట్టుకున్నారు. దేశ విదేశాల్లో 8 వేల నృత్య ప్రదర్శన లు ఇచ్చిన కూచిపూడి నృత్య కళాకారులు డాక్టర్ సంభాల సదాశివనాయుడు నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఎమ్మెల్యే కళాకారులకు అవార్డులు అందజేసి శాలువా,మెమెంటోలతో సత్కరించారు. అనంతరం సంస్థ తరపున సంస్థ చైర్మెన్ బీ. నాగేంద్రయాదవ్ ఎమ్మెల్యేకు పురస్కారం అందించి ఘనంగా సత్కరించారు. సంస్థ చైర్మెన్ నాగేంద్ర యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నృత్య దర్శకుడు డాక్టర్ శ్రీనివాస్, కరస్పాండెంట్ సామల సదాశివరావు, నటి హంస, అసోజు సోమయ్య, కౌన్సిలర్లు చందర్రావు, చంద్రశేఖర్, శ్రీశైలం దేవస్థానం నాట్యాచార్యులు నన్నేమీయ, కళాకారులు బుచ్చిబాబు, పలువురు డాన్స్ మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ వైఫల్యాలను గడపగడపకు తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొప్పుల శ్రీనివాసరెడ్డి, రేపూరి వెంకటాచారి, లిక్కి వెంకటయ్య, కొండారెడ్డి, వీరయ్య, ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, రామకృష్ణారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ ఎలక్ట్రానిక్ మీడియా కమిటీలు ఎన్నిక

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని వర్తక సంఘం భవనంలో ఆదివారం టీయూడబ్ల్యూజే హెచ్ 5-143-నియోజకవర్గ కమిటీలు, ప్రెస్ క్లబ్ ఎలక్ట్రానిక్ మీడియా కమిటీలను ఆదివారం ఎన్నుకున్నారు. 143 అధ్యక్షులుగా త్రిపురం రమేష్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా మానికొండ బావి బారెడ్డి, కోశాధికారిగా చింతరెడ్డి గోడరెడ్డి, ఉపాధ్యక్షులుగా పండ్ల నాగరాజు, శివ బ్రహ్మం నరేష్‌రెడ్డి, శివ, బిక్షం, సహాయ కార్యదర్శిగా మాలోత్ రవీంద్ర నాయక్, హిందుజా రాకేష్ సురేష్, కార్యవర్గ సభ్యులుగా రాకేష్, నరేష్, శ్యైత్రిరెడ్డి, సుధాకర్, సుబ్బారావు, నరేష్ ఎన్నికయ్యారు. అదేవిధంగా ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షులుగా దుగ్గి ఉషశ్రీ, ప్రధాన కార్యదర్శిగా బత్తిని శోభన్‌బాబు, కోశాధికారిగా ఆదినారాయణ, ఉపాధ్యక్షులుగా రమణ కుమార్, పాండు నాయక్, ఒగ్గువిశాఖ యుగంధర్, సహాయ కార్యదర్శిగా విజయకుమార్, ఎస్.శ్రీను శంకరాచారి, నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా దొంతగాని రాజారవే క్రిష్ , ప్రధాన కార్యదర్శిగా సామల వెంకట్ రెడ్డి, కోశాధికారిగా దొంతగాని రమేష్, ఉపాధ్యక్షులుగా నరేష్, సందీప్, వీర, వెంకటేష్, రాకేష్, గురువయ్య, శివారెడ్డి, సహాయ కార్యదర్శిగా వీరగానే నాగరాజు, వినయ్, నాగరాజు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సైదులు, సంకర క్రాంతి కుమార్, ధూళిపాల శ్రీనివాస్, ఓరుగంటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యా, వైద్య రంగాలకు బడ్జెట్ కేటాయింపులు పెంచాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి నెలలో ప్రవేశపెట్టబోయే 2023-24 బడ్జెట్‌లో విద్యా వైద్య రంగాలకు నిధుల కేటాయింపులు పెంచాలని తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కేఏ. మంగ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో తెలంగాణ పౌరస్పందన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. గత బడ్జెట్లో విద్యారంగానికి మొత్తం బడ్జెట్లో 2.64 శాతం, వైద్య రంగానికి 2.10 శాతం మాత్రమే నిధులు కేటాయించారన్నారు.రాబోయే బడ్జెట్లో విద్యకు 10 శాతం, వైద్యానికి 6 శాతం నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. పౌర స్పందన వేదిక జిల్లా అధ్యక్షులు ఆర్.ధనమూర్తి మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో 30 పడకలను 15 పడకలుగా తగ్గించడం అన్యాయం అన్నారు. రాజ్యాంగం ప్రకారం పేదలకు ఉచిత వైద్యం అందాలని ప్రభుత్వ వైద్యశాలను వంద పడకల వైద్యశాలగా స్థాయిని పెంచాలన్నారు. సంతకాల సేకరణ అనంతరం ప్రధానమంత్రికి మెమో రండం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, పౌరా స్పందన వేదిక నియోజకవర్గ ప్రాంతీయ కమిటీ అధ్యక్షులు వి వెంకటరమణ, జిల్లా కమిటీ సభ్యులు జి వెంకటేశ్వర్ రెడ్డి, బడుగుల సైదులు, మందా శ్రీనివాసరావు, ఎం .జనార్ధన్, సిరంగి నరసింహారావు, జిల్లా కమిటీ సలహాదారులు వీరబాబు, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వం ఆటలు ఇక సాగవు

నవతెలంగాణ-పాలకీడు

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను ఆదాని, అంబానీ, కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా అమ్మడానికి బరితెగించిందని సీపీఐ(ఎం) మండల కమిటీ విమర్శించింది. ఆ పార్టీ మండల సమావేశం ఆదివారం వడ్డే సైదయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ బీజేపీ ఎనిమిదేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిందన్నారు. తెలంగాణలో మతోన్మాద బీజేపీ ఆటలు సాగవన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మాట్టే ష్, తరికొండ వెంకటేశ్వర్లు, ఎర్రెడ్ల మల్లారెడ్డి, బానోతు రాజు,మాతంగి ఏసురత్నం, మాలోత్ హాథిరాం, నన్నే పంగ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిజమే అజేయం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-చివ్వెంల

ప్రపంచంలో దోపిడీ, పీడన,వివక్ష,అవినీతి,ఆర్థిక అసమానతలు ఉన్నంతకాలం కమ్యూనిజం అజేయంగా నిలుస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు.ఆదివారం మండలపరిధిలోని బండమీదిచందుపట్ల గ్రామంలో నిర్వహించిన సీపీఐ(ఎం)మండల జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక అసమానతలు ఉన్నంతకాలం కమ్యూనిజం ఉంటుందన్నారు.ప్రపంచంలో కమ్యూనిస్టు సిద్ధాంతానికి ప్రత్యామ్నాయ సిద్ధాంతం మరొకటి లేదన్నారు.ప్రస్తుత పరిస్థితులలో కమ్యూనిస్టు ఉద్యమానికి వడదడుకులు వచ్చినప్పటికీ తిరిగి నిలబడేది కమ్యూనిజమేనని అన్నారు. పేద ప్రజలు, కార్మికులు రైతాంగం, వృత్తిదారులు, సబ్బండ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నికరంగా నిలబడి ఉద్యమాలు నిర్వహించేది సీపీఐ(ఎం) మాత్రమేనని అన్నారు.కొద్దిమంది అవకాశవాదంగా పార్టీ మారినంత మాత్రాన పార్టీకి నష్టం లేదన్నారు.ప్రజలు ఇతర పార్టీలను నమ్మే పరిస్థితులలో లేరని భవిష్యత్ ఎర్రజెండాదేనని జోస్యం చెప్పారు.అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఎనిమిదేండ్ల కాలంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని అమలు చేయలేదని విమర్శించారు.బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులు, గిరిజనులు, మైనార్టీలు,క్రిస్టియన్లకు రక్షణ కరువైందన్నారు.మతం పేరుతో మారణహోమం సృష్టిస్తూ ఐక్యతగా ఉన్న ప్రజల మధ్య మతం చిచ్చు లేపుతూ రాజకీయంగా లబ్ధి పొందేందుకు బీజేపీ కుటిల నీతికి పాల్పడుతుందని విమర్శించారు.రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు.బీజేపీ అవలంబిస్తున్న ఈనెల 26న సూర్యాపేట జిల్లాకేంద్రంలో వందలాది టాక్టర్లతో ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు.ర్యాలీలో రైతాంగం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కొండేటి ఉపేందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,మట్టిపల్లి సైదులు, కోటగోపి, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, మండల కమిటీ సభ్యులు బచ్చలకూర రామ్‌చరణ్, సీనియర్ నాయకులు పారేపల్లి వెంకయ్య, కలగాని సోమయ్య, నాయకులు నాశబోయిన భూషయ్య తుడుచుసోమయ్య,కొల్లూరిబాబు, వెంకట్‌రెడ్డి, పల్లేటి రాములు, దోనేటి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన 12 వార్డ్ కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీనివాస్

నవతెలంగాణ-సూర్యాపేట

సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్‌తోనే దేశ అభివృద్ధి సాధ్యమని అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.పిల్లలమర్రి 12 వార్డ్ కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీనివాస్ కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఆదివారం పిల్లలమర్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు.అభివృద్ధి ఎలా ఉంటదో తెలియని తెలంగాణ ప్రజలకు పరిచయం చేసింది కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ మాత్రమేనన్నారు.దేశంలో ఎక్కడా కూడా తెలంగాణ తరహా అభివృద్ధి జరగలేదన్నారు.మోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో సైతం సాగు కోసం ఇచ్చేది 6 గంటల విద్యుత్ మాత్రమేనన్నారు.అక్కడి ప్రజలు దాహం కేకలతో అల్లాడి పోతున్నారని ఎద్దేవా చేశారు.కేసీఆర్‌ను మించిన నాయకుడు దేశంలో ఎవరూ లేరని పేర్కొన్నారు.ఆయన పాలన కోసం యావత్ భారత దేశ ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు.కేసీఆర్ లాంటి పాలన పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుంటే బీజేపీ పాలనలో దేశంలోని 35 శాతం మంది ప్రజలు ఆకలి కేకలతో అలమటిస్తున్నారన్నారు.మోడీ పాలన కేవలం ఒక్కరిద్దరు సంపన్నులను మరింత సంపన్నులను చేయడం కోసమే సాగుతుందని ఆరోపించారు.తమ ప్రాంత అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌లో చేరిన పిల్లమర్రి కౌన్సిలర్ శ్రీనివాస్, ఇతర పార్టీల కార్యకర్తలకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

పిల్లలమర్రికి మంత్రి వరాలు.....

గత ప్రభుత్వ హయాంలో పంచాయతీగా ఉన్న పిల్లలమర్రిలో 2 కోట్ల రూపాయల నిధులతో సీసీ రహదారులను నిర్మించామని పేర్కొన్నారు.2014 -18 లో సంక్షేమ పథకాల కోసం 22 కోట్ల రూపాయలను ఖర్చు చేశామన్నారు.అభివృద్ధి కోసం కౌన్సిలర్ శ్రీనివాస్ బీఆర్ఎస్ లో చేరిన సందర్భంగా అంబెడ్కర్ నగర్ లో బ్రిడ్జి, అలుగు నీరు బయటకు వెళ్ళే విధంగా మరో బ్రిడ్జి నిర్మాణం కోసం త్వరలోనే శంకుస్థాపన చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ యువ నాయకులు రాపర్తి మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్మెన్ పెరుమాళ అన్నపూర్ణ,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణగౌడ్, గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.పార్టీలో చేరిన వారిలో మాదగోని కేశవులు, చెరుకుపల్లి బంగారి మల్లయ్య, సయ్యద్ రసూల్, బంగారి నరేష్, సట్టు వెంకన్న, చెరుకుపల్లి హరిబాబు, సట్టు కపిల్, కోనేటి కృష్ణ, మేకమ్ వెంకన్న, కామిశెట్టి వంశీ, కొండ మధు, గాజుల సైదులు, కొండ సాయి, గాజుల నాగరాజు, అర్వపల్లి, జనార్దన్, ముత్తిలింగయ్య, ఆలేటి సాంబయ్య, సుంకరి శ్రీను, శ్రీకాంత్ తో పాటు 200 మంది కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు ఉన్నారు.



వ్యాపారులు ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలి

- ఆర్డీఓ రాజేంద్రకుమార్
- మూడోసారి అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన గండూరి కృపాకర్

నవతెలంగాణ-సూర్యాపేట

బట్టల వ్యాపారులంతా కలిసికట్టుగా ఉండే వ్యాపార పరంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకోవాలని, పట్టణ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా మూడోసారి గండూరి కృపాకర్ ఎన్నిక కావడం అభినందనీయమని ఆర్డీవో రాజేంద్రకుమార్, జిల్లా క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి శంకర్ లు అన్నారు.ఆదివారం పట్టణ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటుచేసిన పట్టణ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవములో వారు పాల్గొని మాట్లాడారు.సంఘం కోసం సభ్యుల కోసం పనిచేసే నాయకుడితోనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. సంఘ సభ్యులంతా కలిసికట్టుగా ఉంటూ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.హ్యాట్రిక్ సృష్టించి మూడోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన గండూరి కృపాకర్ మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా అధ్యక్షుడిగా ఉంటూ సంఘ సభ్యులతో కలసి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. కరోనా కష్టకాలాన్ని సైతం వ్యాపారులు ధైర్యంగా ఎదుర్కొనేందుకు కృషి చేశానన్నారు. తమ సంఘం ఆధ్వర్యంలో కరోనా సమయంలో దాతల సహకారంతో అన్నార్తులకు ఉదయం సాయంత్రం అన్నదానం చేయడం జరిగిందని గుర్తు చేశారు.ఈ రెండేండ్ల పదవీకాలంలో సంఘ అభివృద్ధికి మరింత కృషి చేస్తూ సంఘ బలోపేతానికి పాటుపడుతానన్నారు.అనంతరం పట్టణ అధ్యక్షులుగా మూడోసారి గండూరి కృపాకర్, ఉపాధ్యక్షులుగా గుంటి మధుసూదన్, శింగిరికొండ ప్రదీప్ కుమార్, సయ్యద్ షఫీ, ప్రధాన కార్యదర్శిగా ఎలగందుల సుదర్శన్, సహాయ కార్యదర్శిగా దూలం నగేష్, సంయుక్త కార్యదర్శిగా బొమ్మగాని సైదులు, తేలుకుంట్ల వెంకటేశ్వర్లు, కోశాధికారిగా అనంతుల రాజేశ్వర్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గా పాపని యాదగిరిలు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, నూకల మధుసూదన్‌రెడ్డి, బండారు రాజా, ముప్పారపు నాగేశ్వరావు, నూకలవెంకటరెడ్డి, పిసికవీరయ్య, సంఘం ప్రధాన సలహాదారులు కర్నాటి సురేందర్, మొరిశెట్టి కోటేశ్వర్‌రావు, ఈగ వెంకటేశ్వర్లు, సింగరికొండ రవీందర్, పట్టణ క్లాత్‌మర్చంట్ అసోసియేషన్ సభ్యులు, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



అన్ని మతాలసంప్రదాయాలను గౌరవిస్తున్న ప్రభుత్వం



నవతెలంగాణ-అర్వపల్లి

అన్ని మతాల వారి సంప్రదాయాలను రాష్ట్ర ప్రభుత్వం గౌరవిస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గుంటక జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్ అన్నారు .ఆదివారం మండలపరిధిలోని తిమ్మాపురం గ్రామంలో నూతనంగా మజీద్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల వారికి వారి సాంప్రదాయాలకు అనుగుణంగా గౌరవిస్తూ అన్ని రకాల ఏర్పాట్లు చేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు తెలంగాణ ఆదర్శంగా తీసుకుంటున్నాయని అన్నారు. కానీ కొంతమంది కలిసి ఉన్న హిందూ ముస్లిం క్రైస్తవ మధ్య గొడవలు సృష్టిస్తున్నారన్నారు.ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి, ఎమ్మెల్యేకు బీఆర్ఎస్ ఘనస్వాగతం పలికారు.ముస్లిం మత పెద్దలు వారిని సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలువురు ముస్లింపెద్దలు,జెడ్పీ వైస్‌చైర్మెన్ వెంకట్ నారాయణ అసోసియేషన్ చైర్మెన్ మారి పెద్దశ్రీనివాస్‌గౌడ్, గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్, ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, వైస్‌ఎంపీపీ మారుపెద్ది భవాని శ్రీనివాస్‌గౌడ్,జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, మండల అధ్యక్షులు గుండా సోమేశ్‌గౌడ్, పార్టీ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్ ,పాలేల్లి సురేష్, పుప్పాల సోమశేఖర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-తుంగతుర్తి



సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు,నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు.మండలపరిధిలోని వెంపటి, గానుగుబండ గ్రామాల నుండి కాంగ్రెస్,బీజేపీలకు చెందిన100మంది నాయకులు, కార్యకర్తలు ఆదివారం మంత్రి,ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో చేపడుతున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు.పార్టీల చేరిన వారిలో వెంపటి కాంగ్రెస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి చిర్ర నరేష్,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు చిర్రదిలీప్, బహుజన సమాజ్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పుల్లూరు యాకమల్లు, కూరపాటి సోమేష్, వంశీ, నరేష్, గానుగబండ గ్రామం నుండి పంజాల యాదగిరి, జలగం ఉపేందర్, సతీష్, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షుడు తాటికొండ సీతయ్య,జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్,తునికి సాయిలు,కొండగడుపుల నాగయ్య,అబ్బగాని సత్యనారాయణగౌడ్, భాషబోయిన వెంకన్న,పులుగుజ్జ యాకయ్య,గాజుల యాదగిరి, గోపగాని శ్రీనివాస్‌గౌడ్,బొంకురి జలంధర్, ఇరుగు మురళి,పుల్లూరు పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

ఓ లింగా నామస్మరణతో మారుమోగిన పెద్దగట్టు

నవతెలంగాణ-చివ్వెంల

రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద జాతర, యాదవుల ఆరాధ్య దైవం పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతరకు సంబంధించి మొదటి అంకమైన దిష్టి పూజా మహోత్సవం వైభవంగా జరిగింది.సంప్రదాయం ప్రకారం దేవతామూర్తులతో కూడిన దేవరపెట్టెను కేసారం గ్రామం నుండి పెద్దగట్టుకు చేర్చి దిష్టిపూజ నిర్వహించారు పూజలు. ఫిబ్రవరి 5 నుండి 9 వరకు పెద్దగట్టు జాతర జరగనుంది.అయితే 15 రోజుల ముందు దిష్టిపూజా ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ.యాదవ సంప్రదాయం ప్రకారం కేసారంలో ప్రత్యేకపూజలు చేసిన తర్వాత అందనపు సౌడమ్మ దేవతామూర్తులతో కూడిన దేవరపెట్టెను భక్తులు 9 కిలోమీటర్లు నడిచి పెద్దగట్టుకు తరలించారు.భక్తులు కేరింతలు కొడుతూ నృత్యాలు చేశారు. ఓ లింగా నామస్మరణలతో పెద్దగట్టు మార్మోగిపోయింది. గుడి చుట్టూ ప్రదక్షిణ తర్వాత అనువంశిక బైకాన్ పూజారులు లింగమంతులు, చౌడమ్మ దేవాలయాలకు ఎదురుగా పసుపుతో వేసిన చంద్రపట్నంలో దేవరపెట్టెను ఉంచి దిష్టిపూజ తంతును నిర్వహించారు.ఇవాళ వచ్చే భక్తులకు ప్రసాదం ఇచ్చిన తర్వాత దేవరపెట్టెను తిరిగి కేసారం తరలించడంతో దిష్టిపూజా తంతు సంపూర్ణంగా ముగుస్తుంది.ఈ మహోత్సవంలో పెద్దగట్టు ఆలయ కమిటీ సభ్యులు, యాదవ కులస్తులు పాల్గొని పూజలు చేశారు.మహోత్సవం సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



ఎర్రజెండా యోధుడు దార భద్రయ్య

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-గరిడేపల్లి



ఎర్రజెండా యోధుడు దార భద్రయ్య అని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో ఆదివారం భద్రయ్య స్థూపాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. భద్రయ్య చిన్నతనం నుండే ఎర్రజెండా భావాలకంకితమై ఎన్నో ఆటు పోట్లు ఎదురైనప్పటికీ తను నమ్మిన సిద్ధాంతం కోసం చివరిదాకా పని చేశాడని ఆయన సేవలను కొనియాడారు. నేడు దేశంలో కుల, మతాల పేరుతో ప్రజలని రాజకీయాలకు వాడుకుంటున్నారని, మత రాజకీయాలను పక్కకి పెట్టిన రోజు ప్రజలందరూ సుఖశాంతులతో ఉంటారని తెలిపారు. నాడు భూమి కోసం, భుక్తి కోసం పనిచేస్తే నేటి భాజపా నాయకులు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజా సమస్యల విస్మరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కోట గోపి, పార్టీ మండల కార్యదర్శి షేక్ యాకూబ్, మండల కమిటీ సభ్యులు బోయిళ్ళ అర్జున్, గ్రామ సర్పంచ్ బోయిళ్ళ జ్యోతి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ళ నవీన్, నరసయ్య, సైదులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలకేంద్రంలో ఆదివారం శ్రీ కనకదుర్గ ఆలయం ఆవరణలో ప్రహరీ నిర్మాణానికి ఆలయ చైర్మెన్ కొలుపులహరినాథ్ హాజరై శంకుస్థాపన పనులను నిర్మాణ దాత లక్ష్మీ నరేందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రహరీ నిర్మాణ దాతలు కట్కూరి లక్ష్మీ నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్ బేతిరాములు,రాజు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



నేడు రాఘవస్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రక్తదానశిబిరం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలకేంద్రంలో సోమవారం తేదీ 23న నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి సందర్భంగా రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సరోజినీ ఒకేషనల్‌కాలేజీలో (డాక్టర్ ప్రభాకర్ హాస్పటల్ ప్రక్కన) రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నట్టు ఆ సంస్థ అధ్యక్షులు పులిపలుపుల మహేష్ తెలిపారు.ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. శిబిరం విజయవంతానికి స్థానిక ప్రజలు తరలి రావాలన్నారు.సమయం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు బ్లడ్ క్యాంప్ నిర్వహించామన్నారు.రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని విజ్ఞప్తి చేశారు.



పురాతన ఆలయాలకు పూర్వ శోభ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని చందుపట్ల గ్రామంలో ఆదివారం నేచర్ అండ్ ఇండియన్ కల్చర్ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పురాతన శివాలయాన్ని శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిన్నం పాండు, ఎంపీటీసీ కొండల్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో గల పురాతనమైన 11వ శతాబ్దపు శివాలయాన్ని శుభ్రం చేశామని వ్యవస్థాపక అధ్యక్షులు పట్టణం కృష్ణంరాజు తెలిపారు.ఈ ఆలయంలో పేరుకున్న పిచ్చిమొక్కలు, చెత్త, ముళ్ళ చెట్లు,తదితరాలను తొలగించి పరిశుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, గ్రామపెద్దలు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శిగా సుక్కల శ్రీశైలంయాదవ్

నవతెలంగాణ-భువనగిరి రూరల్

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కోఠిలోని వీహెచ్‌పీ తెలంగాణ ప్రాంత కార్యాలయంలో జరిగిన తెలంగాణ ప్రాంత సమావేశంలో సుక్కల శ్రీశైలం యాదవ్‌ను విశ్వహిందూ పరిషత్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ గడ్డమీది మల్లేష్‌గౌడ్‌ను జిల్లా ఉపాధ్యక్షులుగా నియమిస్తూ తెలంగాణ ప్రాంత కార్యదర్శి శాలివాహన ఫండరినాథ్ ప్రకటించారు.ఈ సమావేశంలో ప్రాంత పెద్దలు, అన్ని జిల్లాల ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

24న మైనార్టీ కార్పొరేషన్ లబ్ధిదారుల ఎంపిక

నవతెలంగాణ-భువనగిరి రూరల్

మైనారిటీ కార్పొరేషన్ ద్వారా లబ్దిదారుల ఎంపిక ఈనెల 24వ తేదీన అనగా మంగళవారం ఉదయం 10.30 లకు బ్యాంక్ అధికారుల సమక్షంలో మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనన్నట్టు ఎంపీడీఓ గుత్తా నరేందర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓబీఎంఎస్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాజరుకావాలని కోరారు.



బియ్యం అందజేత

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన గ్యాధపాక చంద్రయ్య ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి కుటుంబసభ్యులను టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు.50 కిలోల బియ్యం అందజేశారు .అనంతరం వారి కుటుంబసభ్యులకు మనోధైర్యాన్ని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్‌రెడ్డి,మాజీ సర్పంచ్ శంకరయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు గాజుల దశరథ, మహిళా విభాగం అధ్యక్షురాలు దీప, నాయకులు భిక్షపతి, గణేష్, మస్తాన్, యాదగిరి పాల్గొన్నారు.



కౌలురైతుల సమస్యలపై కక్కిరేణిలో సర్వే

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని కక్కిరేణి గ్రామంలో ఆదివారం కౌలు రైతుల సమస్యలపై రైతు సంఘం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి, సభ్యత్వ నమోదు చేశారు.ఈ సందర్భంగా రైతు సంఘం మండల అధ్యక్షులు గన్నెబోయిన విజయభాస్కర్ మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితులలో కౌలురైతులు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.కౌలు రైతులకు ప్రభుత్వాల నుండి ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదన్నారు.వారికి ప్రభుత్వం ద్వారా రుణం, రైతూబీమా సౌకర్యం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కోశాధికారి వేముల సైదులు, రైతుసంఘం గ్రామ అధ్యక్ష కార్యదర్శులు కన్నెబోయిన యాదయ్య, తరాల నర్సింహ, చింతల నరేందర్, మహేందర్, నర్సింహ, సైదులు, చెన్నయ్య, మల్లేష్, బుర్ర శంకర్, దుర్గమ్మ, అండాలు, వినోద తదితరులు పాల్గొన్నారు.



పెండింగ్ స్కాలర్‌షిప్‌లు,ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

నవతెలంగాణ-తుర్కపల్లి

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాల్సిన స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదలచేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు డిమాండ్ చేశారు.ఆదివారం మండలకేంద్రంలోని రవీందర్‌రెడ్డి భవనంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పటికే సుమారు రూ.4000 కోట్లు స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు.రెండేండ్లుగా పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.కళాశాల యాజమాన్యాలు స్కాలర్‌షిప్‌లు చెల్లిస్తేనే సర్టిఫికెట్లను ఇస్తామని తేల్చి చెబుతున్నారన్నారు.ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు లావుడియారాజు, జిల్లా సహాయ కార్యదర్శి చింతలశివ, మండలనాయకులు అఖిల్ పాల్గొన్నారు.

రాయిలా పడి ఉన్న సమాజాన్ని మేల్కొలిపేవాడే కవి

- తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్
- మోత్కూరులో ప్రజాభారతి 'మోదుగురేకులు' పుస్తకావిష్కరణ

నవతెలంగాణ-మోత్కూరు



ప్రపంచాన్ని సైతం తన తపోశక్తితో రాయిలా మార్చే శక్తి రుషికి ఉంటుందని, కానీ రాయిలా చైతన్యంలేకుండా మగ్గిపోతున్న సమాజాన్ని, ప్రపంచాన్ని మేల్కొలిపే శక్తి కవులు, సాహితీవేత్తలకు ఉంటుందని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ అన్నారు.మోత్కూరు ప్రజాభారతి సాహితీ, సాంస్కృతిక, సామాజిక సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జీఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో 'మోదుగురేకులు' పుస్తకావిష్కరణ, సాహితీ పురస్కారాల ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ మాట్లాడుతూ ఎందుకో తెలియదు గాని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు, ప్రభుత్వం వచ్చిన తర్వాత జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వచ్చిన కన్ఫ్యూజన్ కారణంగా ప్రశ్నించే చాలా గొంతులు మూగబోయాయని, ఎందుకో నాకూ తెలియదంటూ మీకే తెలియాలన్నారు. ఏదైనా తప్పు గాని, నష్టం గాని జరిగితే అది రాష్ట్ర ప్రభుత్వమా, కేంద్ర ప్రభుత్వమా ఏదైనా కావచ్చు ప్రశ్నిస్తే తప్పేముందని, కవులు, సాహితీవేత్తలు, మేధావివర్గంగా ఇకమీదటనైనా ప్రశ్నిస్తారని ఆశిస్తున్నానన్నారు. మేధావివర్గం కేంద్ర ప్రభుత్వం ఏదైనా తప్పు చేస్తే మంచి ఆర్టికల్ రాసి చెప్పవచ్చని, తానేదో పార్టీలో, రాష్ట్ర ప్రభుత్వంలో ఉండి అనుకూలంగా మాట్లాడుతున్నానని కాదని ఒక దగ్గర తప్పు జరిగితే ప్రశ్నించాల్సిన అర్హత, హక్కు కవులు, సాహితీవేత్తలకే ఉంటుందన్నారు. నిజమైన తెలంగాణ ఉద్యమం జరిగి ఎన్నో ప్రాణాలు పోతున్నా ప్రపంచానికి చూపించకుండా ఆంధ్రావాళ్లు కృత్రిమ ఉద్యమం చేస్తున్న సమయంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ రెండే మాటల్లో "మనది చాన్నాళ్ల ఉద్యమం..వారిది ఛానళ్ల ఉద్యమం" అని చెప్పారన్నారు. తెలంగాణ ఉద్యమంలో సాహిత్యమే కీలక భూమిక పోషించిందన్నారు.తెలుగు భాషా అంతరించి పోతుందేమోనన్న ఒక భయాందోళన వాతావరణం కనిపిస్తున్న నేపథ్యంలో కనీసం భావితరానికి తెలుగు భాష ప్రాముఖ్యతను అందించాలన్న తపనతో ప్రజాభారతి చేస్తున్న ప్రయత్నాన్ని ఆయన అభినందించారు.ఈ సందర్భంగా నల్లగొండకు చెందిన సాహితీవేత్త డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డికి ప్రజాభారతి జీవన సాఫల్య పురస్కారం, రచయిత్రి నెల్లుట్ల రమాదేవి, దాస్యం సేనాధిపతిలకు సాహిత్య పురస్కారం, ప్రొఫెసర్ డాక్టర్ జలంధర్ రెడ్డికి సాహిత్య సేవా పురస్కారం ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ప్రజాభారతి అధ్యక్షుడు తొర్ర ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన సభలో మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మీ నర్సింహారెడ్డి,జెడ్పీటీసీ గోరుపల్లి శారదసంతోష్‌రెడ్డి, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ, ఉమ్మడి ఏపీ సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు, మేడ్చల్ అడిషనల్ కలెక్టర్ డాక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, రిటైర్డ్ కలెక్టర్ డీపీ.రాయుడు, సెక్రటరీ టు సీఎస్ కె.విద్యాసాగర్, ప్రొఫెసర్లు చక్రధర్ రావు, అక్కెనపల్లి రఘురాంరావు, రచయితల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పోరెడ్డి రంగయ్య, బండారు జయశ్రీ, ప్రజాభారతి ప్రధాన కార్యదర్శి మర్రి జయశ్రీ, ఉపాధ్యక్షులు వారాల యాదగిరి, మోత్కూరు బ్రహ్మచారి, దేవినేని అరవిందరాయుడు, టి.మనోహరాచారి తదితరులు పాల్గొన్నారు.

క్రిస్టల్ టౌన్‌షిప్ ప్రీమియం వెంచర్ ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి

క్రిస్టల్ టౌన్‌షిప్ ప్రీమియర్ వెంచర్‌ను బాబా ఇన్రా అధినేత ఎంఏ మజీద్‌బాబా ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మజీద్ బాబా మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులో ఉండే విధంగా గత 20, 25 ఏండ్లుగా పట్టణానికి అతి సమీపంలో ప్రజల యొక్క కోరిక మేరకు కస్టమర్లే దేవుళ్ళుగా భావించి వారికి అందుబాటులో ఉండే విధంగా వెంచర్లను చేస్తున్నామన్నారు.ఇప్పటికీ చాలా వెంచర్లు చేసి దిగ్విజయవంతంగా పూర్తి చేశామన్నారు.ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అన్ని విధాల సౌకర్యాలు తాము చేస్తున్న వెంచర్‌లో ఏర్పాటుచేసి నిబంధనలకు అనుగుణంగా హెచ్ఎండీఏ రేరా అనుమతితో వెంచర్‌ను ప్రారంభించామన్నారు.వెంచర్‌లో అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తూ అద్భుతంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామన్నారు. కస్టమర్లు అందరు కూడా మా యొక్క వెంచర్లను వీక్షించి కొనుగోలు చేసిన ప్రతి కుటుంబ యజమాని నేడు అన్ని విధాలుగా సంతోషంగా ఉన్నారన్నారు.ఇకముందు రోజుల్లో కూడా ప్రజలకు కస్టమర్లకు అందుబాటులో ఉండే విధంగా చూస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండి అనీష్ రెహ్మాన్, సుజాయత్ అలీ కౌసర్,అవేస్ చిస్తి,ఫరీహఅబ్దుల్ సమీ, సాదం కృష్ణ పోతంశెట్టి చంద్రపాల్, వెంకటేష్,ఎండి.అలీమ్, జావిద్‌అజర్ పాల్గొన్నారు.

55వ రోజుకు చేరిన రిలే నిరాహారదీక్షలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

బస్వాపూర్ రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న బీఎన్ తిమ్మాపూర్ భూ నిర్వాసితులు రిజర్వాయర్ కట్టపై రిలే నిరాహారదీక్షలు ఆదివారం నాటికి 55 వ రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా భువనగిరి మాజీ పీఏసీఎస్ చైర్మెన్ ఎడ్ల సత్తిరెడ్డి మాట్లాడుతూ మా గ్రామంలో ఉన్న భూ నిర్వాసితులకు అందరికీ భూముల నష్టపరిహారం ఒకేసారి చెల్లించాలని కోరారు.గ్రామంలో ఉన్న అందరికీ ప్యాకేజీ అందించి, హుస్నాబాద్‌లో ఏర్పాటవుతున్న ప్లాట్లు త్వరగా కేటాయించి ఇండ్లు నిర్మించుకోవడానికి అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇదివరకు మా గ్రామ రైతులు అందరికీ భూముల నష్టపరిహారం వేస్తామని చెప్పి అధికారులు జనరల్ అవార్డు ప్రకటించడం జరిగిందనీ, అందులో కొందరికి మాత్రమే భూముల నష్టపరిహారం అందించారన్నారు. నష్టపరిహారం రాని రైతులకు పాత జనరల్ అవార్డు తొలగించి, కొత్త అవార్డును ప్రకటించి మాకు భూముల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జూపల్లి దేవేందర్, ఎంపీటీసీ ఉడుత శారదా ఆంజనేయులుయాదవ్, మాజీ సర్పంచ్ రావుల అనురాధ నందు, వార్డు సభ్యులు వళ్ళందస్ పరమేష్, జిన్న నర్సింహ, దొంకేనసాయి, ఉడుత శ్రీశైలం, జూపల్లి శివ, పిన్నంబాబు, పిన్నంరాజు, జిన్ననవీన్, జంగిటి నరేష్, బాషపల్లి రాజు, అన్నెపు భాను, కుసుమ శివ కుచుల విగ్నేష్ ఎండి శానుర్ జిన్న రాంబాబు లు పాల్గొన్నారు.



బొల్లేపల్లిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం



నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలం బొల్లేపల్లి గ్రామంలో 1977-78 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అప్పటి ఉపాధ్యాయులు నర్సయ్య, సత్యనారాయణ, ఎంఏ జాఫర్, రవీందర్‌రెడ్డిలు పాల్గొని మాట్లాడారు.విద్యార్థులు చిన్నతనంలో చేసిన అల్లరి చేష్టలను నెమరేసుకున్నారు.గతంలో గురువులు అంటే భయం భక్తి ఉండేవని ప్రస్తుతం లేవన్నారు.పూర్వ విద్యార్థులు గోదా నరేందర్ గౌడ్, ఎం.జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో చేసిన అల్లరి చిల్లర చేష్టలను గుర్తు చేసుకున్నారు.గతంలో గురువు చెప్పిన విద్యతో తాము ఈ స్థాయిలో ఉన్నామని గర్వంగా చెప్పుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బాలకృష్ణ, అయ్యన్న గౌడ్, నిరంజన్‌రెడ్డి, చంద్రయ్య, పద్మారెడ్డి, ఇందిరా, టి.ఉమా, ఎం.సుమతి పాల్గొన్నారు.

మోత్కూర్‌ను నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మోత్కూర్

మున్సిపల్ కేంద్రమైన మోత్కూరు కేంద్రంగా నియోజకవర్గంతో పాటు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ కోరారు.ప్రయివేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆదివారం మోత్కూరు వచ్చిన ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతకుమారి సెక్రెటరీ కె.విద్యాసాగర్‌కు బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు రామన్నపేట, నేడు తుంగతుర్తి ఈనియోజకవర్గంలో పెద్ద మండలమైన మోత్కూరు మున్సిపాలిటీగా ఏర్పడినప్పటికీ ఆశించిన అభివృద్ధి జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో జరిగే నియోజకవర్గాల పెంపులో అడ్డగూడూరు, ఆత్మకూరు (ఎం) గుండాల, మోటకొండూరు మండలాలను కలిపి మోత్కూరును నియోజక వర్గంగా ఏర్పాటు చేయడంతో పాటు రెవెన్యూ డివిజన్ చేయాలని కోరారు.రెండు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని సెక్రటరీ టు సీఎస్ విద్యాసాగర్ హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్యగిరి, చంద్రశేఖర్, యాకేశ్ పాల్గొన్నారు.



సేవాలాల్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి

నవతెలంగాణ-భువనగిరి

సేవాలాల్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలని సేవాలాల్ సేన జిల్లా కన్వీనర్ ధీరావత్ బీమానాయక్ కోరారు.సుందరయ్యభవన్ భువగిరిలో ఆదివారం గిరిజన సమస్యలపై సమావేశం నిర్వహించారు.సేవా లాల్ సేన నూతన జిల్లా కమిటీ ఏర్పాటు జిల్లా కన్వీనర్‌గా ధీరావత్ భీమానాయక్‌ను, కో కన్వీనర్‌గా మోతిరామ్‌నాయక్ ఎన్నుకున్నారు.ఎజెండా అంశాలు, తీర్మానాలు ఫిబ్రవరి 15 న జరిగే సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా సెలవు దినం ప్రకటిస్తూ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుక నిర్వహణకు 33 జిల్లాలకు గాను ప్రతి జిల్లాకు పది లక్షల రూపాయలు చొప్పున నిధులు వెంటనే మంజూరు చేయాలి. రాజ్యాంగపరమైన గిరిజన హక్కుల సాధనకై సమస్యలు పరిష్కరించుకునేందుకు ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వం ప్రకటించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లనిర్మాణం కోసం నిరుపేద గిరిజన కుటుంబాలకు మూడు లక్షల రూపాయలకు బదులుగా 10 లక్షల రూపాయలు ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గిరిజనబంధుకు వెంటనే జీఓ జారీ చేసి అమలు చేయాలని కోరారు.





ఏకశిలా పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్‌కు విధూషణ్ పురస్కారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రముఖ ఇట్రాడ్ సేవా సంస్థ సోచ్ వారి నుండి ఏకశిలా పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ ఇందిరా ఉపేందర్‌రెడ్డి విధూషన్ పురస్కారాన్ని అందుకున్నారు.30 ఏండ్లుగా విద్యారంగంలో అనేకమంది విద్యార్థులను తీర్చిదిద్ది ఉత్తమపౌరులను సమాజానికి అందించడంతో వీరి విశిష్ట సేవలను గుర్తించి ఇట్రాడ్ సేవా సంస్థ సోచ్ హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా ఇందిరా ఉపేందర్‌రెడ్డి దంపతులకు విధూషన్ పుర స్కారాన్ని అందుకున్నారు.ఈసందర్భంగా పలువురు ప్రముఖులు వారికి విధూషన్ అవార్డు రావడం పట్ల అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జేడీ లక్ష్మీనారాయణ, చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధానార్చకుడు గంగరాజన్, ఇట్రాడ్ సోచ్ సంస్థ అధ్యక్షుడు మధుకర్‌రెడ్డి, రెడ్‌క్రాస్ సంస్థ చైర్మెన్ దాస భీంరెడ్డి, ప్రముఖ కూచిపూడి నృత్య శిక్షకురాలు పద్మశ్రీ పద్మజారెడ్డి పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి సీపీఐ(ఎం)ఆర్థికసాయం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలోని పుట్టపాక గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) కార్యకర్త పిట్ట సాలయ్య(60) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.మృతుని కుటుంబానికి పుట్టపాక గ్రామ శాఖ ఆధ్వర్యంలో రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఆర్థిక సహాయాన్ని పార్టీ సీనియర్ నాయకులు దొంతగోనిపెద్దులు, గ్రామ శాఖ కార్యదర్శి పిట్ట రాములు మృతుని కుటుంబసభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.సాలయ్య మృతి సీపీఐ(ఎం)కు తీరని లోటన్నారు.మృతుని కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మర్రి వసంత,ఆ పార్టీ నాయకులు కొంగరి మారయ్య, పంకర్ల యాదయ్యకేసిరెడ్డియాదవరెడ్డి, శివశట్టి లాలయ్యపిట్ట గాలయ్య పాల్గొన్నారు.



శివస్వాముల మహాపడిపూజ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండల కేంద్రంలో ఆదివారం పోచమ్మ గుడి ఆవరణలో చింతపండు వెంకటేష్ స్వామి నిలయంలో గురుస్వామి, గణపురం ఇంద్రదాస్ ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో శివ స్వాములు మహాపడిపూజ నిర్వహించారు.12 మెట్లు ఏర్పాటు చేసి, దీపారాధన అభిషేకం నిర్వహించారు.భక్తి గీతాలు ఆలపించారు.ఈ కార్యక్రమంలో శివస్వాములు యేలుగల కుమారస్వామి, బొడ్డు రమేష్ ,కొప్పు ఉమేష్, గంజి వెంకటేష్, సంతోష్ కుమార్, అయ్యప్ప గురు స్వామి మంగళంపల్లి నాగరాజు, భక్తులు చింతపండు పద్మజ, ఎలుగల స్వర్ణలత, కొకల శ్రీదేవి, గరిగే శ్రావణి, గరిగే పర్థిక,కోకల సందీప్,యేలగల సాత్విక్, దేవ్, ఎలుగల సాహిత్ రాజ్, సీత శ్వేత, కరుణ, లతా,శ్రీజ,భార్గవి,ఉదయ్,అంజి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



అపూర్వ సమ్మేళనం

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు 1995-1996 పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు.కొన్నేండ్ల తర్వాత స్నేహితులు కలుసుకుని ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయు లందరికీ విద్యార్థులు పూలమాలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యను బోధించిన ఉపాధ్యాయులను మర్చిపోకుండా ఇలాంటి సమ్మేళనం చేయడం ఎంతో సంతోషకరమన్నారు.అలాగే ప్రతి ఒక్క విద్యార్థికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కట్ట శ్రీకాంత్‌గౌడ్,గుర్రాల లక్ష్మారెడ్డి,లింగ రామచందర్, నాగులు, రాకేష్‌రెడ్డి,కృష్ణారెడ్డి,శేఖర్, మల్లారెడ్డి, కొండల్‌రెడ్డి, శివకుమార్, రమేష్, రాజు, వెంకటేష్, బాలరాజ్, జయశ్రీ, రమాదేవి, అనురాధ, పద్మజ, పారిజాత, కవిత ,వసంత ,తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల అరెస్టును ఖండిస్తున్నాం

భువనగిరిరూరల్ :317 జీవో వల్ల స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు తమ సొంత జిల్లాలకు బదిలి చేయాలని డిమాండ్ చేస్తూ , చలో ప్రగతిభవన్ ముట్టడికి తలపెట్టిన కార్యక్రమానికి ఉపాధ్యాయులు తెల్లవారుజాముననే రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికి అక్కడ ముందస్తు అరెస్టు చేయడానికి పిడిఎఫ్ జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. 13 జిల్లాల్లో స్పౌజ్ టీచర్లను బదిలీ చేయడానికి దీక్ష చేస్తున్న టీచర్లను రౌడీలని సంబందించిన విద్యాశాఖ డైరెక్టర్ వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. సహకారం అరెస్ట్ చేసిన ఉపాధ్యాయులను వెంటనే రిలీజ్ చేయాలని కోరారు. ఈ సమావేశంలో డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సుంకోజు భాస్కర్, జిల్లా అధ్యక్షులు మైలారం సత్తయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మీనర్సింహారెడ్డి పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ నిరుపేద కుటుంబాలకు గొప్ప వరం

నవతెలంగాణ-బొమ్మలరామారం

ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేద కుటుంబాలకు గొప్ప వరమని భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మన్నె శ్రీధర్ అన్నారు.మండలం మర్యాల గ్రామానికి చెందిన ఎర్రోళ్ల యాదమ్మ భర్త నర్సింహ అనారోగ్యానికి గురి కావడంతో చికిత్స నిమిత్తంఆస్పత్రిలో పెద్ద మొత్తంలో ఖర్చు కాగా, ఆ విషయం తెలుసుకున్న భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మన్నె శ్రీధర్, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి దృష్టికి తీసుకువెళ్లగా, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.36,500 మంజూరయ్యాయి.మంజూరైన చెక్కును ఆదివారం బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఈదులకంటి రాజిరెడ్డి చేతుల మీదుగా ఆ కుటుంబానికి అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేద కుటుంబాలకు వరం లాంటిదని, ప్రత్యక్షంగా వారికి సహకరించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల హరిబాబు, బండ శ్రీధర్, సందగల్ల నవీన్, పొట్ట బాల్ నరసింహ, వడ్లకొండ శ్రీకాంత్, మన్నెపాండు, ఎర్రోళ్ల నవీన్, తూముకుంట కేశనాగులు, ప్యారారం అనిల్, షేక్ ఆరిఫ్, ఎర్రోళ్ల అశోక్, సందగళ్ళ కార్తిక్, మొరుగు బాలరాజ్,



బండ భరత్, ఎర్రోళ్ల శ్రీను, ముత్తిరెడ్డి శ్యాంబాబు, సంగి చిన్న, నల్లగొండ ఉదయ్, నల్లగొండ సిద్ధు, ఎర్రోళ్ల చింటూ, ఎర్రోళ్ల కర్నాకర్, ఎర్రోళ్ల జగన్, ఎర్రోళ్ల నితిన్, పొట్ట నరహరి, ఎర్రోళ్ల శివ, ఉప్పనూతుల భాను, ఎర్రోళ్ల రాజు, ఎర్రోళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో ఎల్.చంద్రమౌళి తెలిపారు.ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మీనర్సింహారెడ్డి అధ్యక్షతన ఉదయం 10.30 గంటలకు సమావేశం జరుగుతుందని, ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.



ఆర్‌కే హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-భువనగిరిరూరల్/ రాజపేట

యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్రానికి చెందిన శ్రీ ఆర్‌కేహాస్పిటల్, చావా ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో ఆదివారం రాజపేట మండలం రఘునాథపురంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజకుమార్ మాట్లాడుతూ పల్లెపల్లెకు వైద్య కార్యక్రమంలో భాగంగా 92వ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించినట్టు తెలిపారు.డాక్టర్ చావా అశ్లేష దంత వైద్య నిపుణులు ఈ వైద్య శిబిరం నందు 250కు పైగా ప్రజలకు పరీక్షలు నిర్వహించి వారికి కావాల్సిన మందులు పంపిణీ చేశారు.ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్, యూరిక్‌యాసిడ్, నరాలబలహీనత, విటమిన్ డీ3 మొదలగు పరీక్షలు నిర్వహించారు.ఈ వైద్య శిబిరం నందు ముఖ్యఅతిథులుగా కె.ప్రభాకర్‌రెడ్డి, తహసీల్దార్ పి.రవికుమార్,సర్పంచ్ గాడిపల్లి శ్రావణ్‌కుమార్,ఎంపీటీసీ బుడగ రేణుక, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్ పాల్గొన్నారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎక్కడి నుంచైనా పోటీకి సిద్ధం

నవతెలంగాణ-కోదాడరూరల్

పార్టీ నిర్ణయం మేరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎక్కడి నుంచి అయినా పోటీ చేసేందుకు సిద్ధమేనని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో ఓ ప్రయివేట్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి పోలీసుల అండలతో గ్రామానికి ఒక ఎమ్మెల్యేని పెట్టి దుర్మార్గంగా మునుగోడులో గెలిచారని,



నైతికంగా బీజేపీ పార్టీదే విజయం అని తెలుగు రాష్ట్రాల ప్రజల గంటపదంగా చెబుతున్నారన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి, రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, జిల్లా కార్యవర్గ సభ్యుడు సాతులూరి హనుమంతరావు, మునగాల మండల అధ్యక్షుడు కృష్ణ ప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఎర్రగాని రాధాకృష్ణ, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు కోటకొమ్ముల భాగ్యలక్ష్మి, పట్టణ ప్రధాన కార్యదర్శి మునగా నరేష్, ఉపాధ్యక్షుడు వెంకటకృష్ణ ఐటీ,గణేష్, సోషల్ మీడియా సెల్ అసెంబ్లీ కన్వీనర్ రౌతు కళ్యాణ్, గోపాలకృష్ణ బుర్ర నవీన్, తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల సర్వసభ్య సమావేశం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ చింతా కవిత రాదారెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విజయశ్రీ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశానికి మండల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కాగలరని ఆమె కోరారు.

శాసనమండలి చైర్మన్‌కు వినతి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

అనాథ పిల్లలను ప్రభుత్వమే ఆదుకోవాలని మహాజన సోషలిస్ట్ పార్టీ మహాజన నేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి ఆదివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనాథ పిల్లలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. వారు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు ప్రభుత్వం త్వరగా పరిష్కారం చూపాలని వినతిలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ మండల ఇన్‌చార్జి ఎర్రసాని గోపాల్ మాదిగ, సీనియర్ నాయకులు నోముల పురుషోత్తం మాదిగ, అంబాల నవీన్ మాదిగ, నాగిళ్ల స్వామి మాదిగ తదితరులు పాల్గొన్నారు.



ఉప్పలమ్మ తల్లిదేవాలయంలో మంత్రి ప్రత్యేకపూజలు

నవతెలంగాణ-సూర్యాపేట

ఉప్పలమ్మల్లి తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరికీ ఉండాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు.ఆదివారం స్థానిక దిగుమతి హమాలీ యూనియన్ భవన్‌లో జరిగిన ఉప్పలమ్మ తల్లి పండుగలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు.అందరూ కలిసి కట్టుగా ఉండి పండుగ నిర్వహించుకోవడం శుభ పరిణామం అన్నారు. ఎక్కువ మంది ఉన్న యూనియన్ భవనం ను విస్తరించేందుకు కావాలిసిన సహాయ సహకారాలు అంద జేస్తానని హమాలీ సోదరులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్, గ్రంథాలయ చైర్మెన్లు అన్నపూర్ణమ్మ, నిమ్మల శ్రీనివాస్ గౌడ్,బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ తాహేర్‌పాషా, పెద్దగట్టు చైర్మెన్ కోడి సైదులుయాదవ్, ఉప్పలఆనంద్, బత్తుల జాని,రామగిరి నగేష్ తదితరులు పాల్గొన్నారు.



కల్యాణ్ చక్రవర్తి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన మామిడి సైదులు పెద్ద కుమారుడు సాఫ్ట్వేర్ ఉద్యోగి కళ్యాణ్ చక్రవర్తి ఇటీవల ప్రమాద వశాత్తు సాగర్ ఎడమ కాల్వలో జారీ పడి మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని ఆదివారం ఎంపీపీ నేమ్మాది బిక్షం పరామర్శించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ చక్రవర్తి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కుమారుడు లేనిలోటు తల్లిదండ్రులకు తీరని లోటని వారికి దేవుడు మనో బలాన్ని ఇవ్వాలని కోరారు. పరామర్శించిన వారిలో నాయకులు మామిడి పరందాములు, పిఏసీఎస్ వైస్ చైర్మెన్ బొల్లే జానయ్య, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-డిండి

డిండి మండల సర్వసభ్య సమావేశాన్ని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ మాధవరం సునీత జనార్దన్‌రావు అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో గిరిబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు సకాలంలో విచ్చేసి సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

ఐఎఫ్‌టీయూ జిల్లా సదస్సును జయప్రదం చేయండి

నవతెలంగాణ-నాగారం

కార్మిక చట్టాల సంక్షేమ పథకాలు అమలుకై తిరుమలగిరి పట్టణంలో జరిగే జిల్లా కార్మిక సదస్సును జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ ఐఎఫ్‌టీయూ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం నాగారం మండల కేంద్రంలో ఐఎఫ్‌టీయూ జిల్లా సదస్సు పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలన్నారు. ఈ సదస్సుకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో పివైఎల్ జిల్లా నాయకులు వేర్పుల కర్ణాకర్, ఐఎఫ్‌టీయూ నాయకులు గంట లింగమల్లు, బొడ్డుపల్లి అనిల్, ఆకుల సుభాష్, షేక్ షరీఫ్, గణేష్,గండమల్ల బిక్షం,బొమ్మగాని జానీ, పర్శురామ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌కు వినతి

నవతెలంగాణ-నాగారం

తుంగతుర్తి శాసనసభ్యులు గాధరి కిషోర్‌కుమార్‌కు ఆదివారం భాషా ఉపాధ్యాయుల జేఏసీ జిల్లా అధ్యక్షులు శీలా అవిలేను జేఏసీ కమిటీ తరపున పండిట్లను స్కూల్ అసిస్టెంట్‌గా మార్చడానికి సహకరించమని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017 వ సంవత్సరం ప్రపంచ తెలుగు మహాసభలలో పండిట్లను స్కూల్ అసిస్టెంట్‌గా సీఎం కేసీఆర్ ప్రమోషన్ ఇస్తానని ఇచ్చిన హామీ మేరకు ఇప్పుడు ప్రకటించే ప్రమోషన్ బదిలీలలో స్కూల్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ ఇవ్వాలని కోరుతూ శాసనసభ్యులు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు కే. వీరన్న, జిల్లా కమిటీ



సభ్యులు జే సుధాకర్, సిహెచ్ .రవి, వెంకన్న, ఎం. సైదులు, ఆర్.ప్రభాకర్, రవీందర్‌కే.మధు, ఆర్‌యూపీపీ జిల్లా అధ్యక్షులు రామ్మూర్తి, జిల్లా బాధ్యులు సిహెచ్ ప్రదీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలి

నవతెలంగాణ-దేవరకొండ

నియోజకవర్గంలో అర్హులైన దళితులందరికీ దళితబంధు కేటాయించాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా జిల్లా కోఆర్డినేటర్ ఎర్ర ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గ్రంథాలయంలో నియోజకవర్గ సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలోని కొండ భీమనపల్లి శివారులో ఉన్న పెంచికల్పహాడ్‌లో గల డబల్ బెడ్‌రూమ్ ఇండ్లను కొండ భీమనపల్లి నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనార్టీ, ఓసీలలో ఉన్న పేదలకు గుర్తించి అరులైన వారందరికీ 100 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని స్థానిక ఎమ్మెల్యే ప్రమోద్ రవీంద్ర కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. ఫిబ్రవరి 6వ తేదీన జిల్లా కార్యవర్గ సమావేశం దేవరకొండలో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధికార ప్రతినిధి మొండి కత్తి లింగన్న హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు పొట్ట ఇదయ్య, అంకూరి దానయ్య, జైపాల్, కొట్టం కృష్ణ, అంజయ్య ,తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్‌తో లక్ష్యాన్ని చేరుకోవాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రెగ్యులర్ పాఠశాలలో చదువుకోలేని వారు ఓపెన్ స్కూల్ ద్వారా తమ లక్ష్యాన్ని చేరుకోవాలని ఓపెన్ స్కూల్ రాష్ట్ర కోఆర్డినేటర్ కే.మాధవి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ తరగతులను ఆదివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా అభ్యాసకులతో మాట్లాడుతూ ఆర్థికపరమైన కుటుంబ సమస్యలతో ఆరోగ్య సమస్యలతో చదువులో ఆటంకం కలిగిన వారు మనోధైర్యాన్ని కోల్పోకుండా 14 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు 10వ తరగతిలో అడ్మిషన్ పొంది విద్యను కొనసాగించవచ్చని పేర్కొన్నారు. అదే తరహాలో పదో తరగతి ఉత్తీర్ణులై ఇంటర్మీడియట్ చదవలేక మధ్యలో ఆపివేసినా వారు ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన వారు తిరిగి ఓపెన్ స్కూల్ ద్వారా ఇంటర్మీడియట్ పూర్తి చేసుకోవచ్చని పేర్కొన్నారు. రెగ్యులర్ 10వ తరగతి ఇంటర్మీడియట్ సమానమైన అర్హత ఈ సర్టిఫికెట్ కలిగి ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ జగదీష్ ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ వన్ కోఆర్డినేటర్ తడకమల్ల కవిత, కోఆర్డినేటర్లు వైద్యం శ్రీనివాస్, రావుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, నరసింహ పాల్గొన్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన పొట్లపల్లి ప్రభాకర్ కుమార్తె, కుమారుని పట్టు వస్త్రాల అలంకరణ కార్యక్రమానికి ఆదివారం నకిరేకల్ మాజీ శాసనసభ్యులు, ఉద్దీపన చైర్మెన్ వేముల వీరేశం హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. వారి వెంట చిట్యాల మాజీ మార్కెట్ చైర్మెన్ కాట వెంకటేశం, ఎదులపూరి కృష్ణ, ఏర్పుల పరమేష్, కౌన్సిలర్లు నీలకంఠ నరేష్, పొట్లపల్లి శీను, కోసం అశోక్, ఓర్సు నరసింహ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడలలో రాణించాలి

నవతెలంగాణ-చిట్యాల

విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలలో కూడా ప్రావీణ్యం కల్పించాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో డీవైఎఫ్ఐ, ఐద్వా, ఎస్ఎఫ్ఐల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గులు, కబడ్డీ పోటీలలో గెలుపొందిన యువతీయువకులకు బహుమతులు అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరూరి లాలమ్మ, కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్, రైతు సంఘం జిల్లా నాయకులు అరూరి శీను, లడే రాములు, లడే శ్రీను, డివైయఫ్ఐ మండల కార్యదర్శి పంది నరేష్, జోగు నాగరాజు, కందుల అనిత, ఉపసర్పంచ్ సామ వసంత, విజయలక్ష్మి, పేర్వారం రాములు, ఎండీ. ఖలీల్, లత తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

నవతెలంగాణ-మాడుగులపల్లి

కోలగట్ల వెంకటరెడ్డి (48) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి మృతి చెందిన సంఘటన చెరువుపల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. మాడుగులపల్లి ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం మండలంలోని చెరువుపల్లి గ్రామానికి చెందిన కట్ట అరుణ వ్యవసాయ బావి వద్ద మోటారు రిపేరు చేస్తుండగా ప్రమాదవశాత్తు బావి అంచు నుండి కాలుజారి బావిలో పడి మృతి చెందాడు. మృతుడి భార్య కోలగట్ల జ్యోతి పిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ నరేష్ తెలిపారు.

తాప్రా జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలో ఆదివారం జరిగిన తాప్రా జిల్లా ద్వితీయ మహాసభలలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ సంఘం నూతన జిల్లా గౌరవ అధ్యక్షుడిగా కుకుడాల గోవర్ధన్, అధ్యక్షులుగా నూకల జగదీష్‌చంద్ర, ఉపాధ్యక్షులుగా యానాల కృష్ణారెడ్డి, వనం వాణిశ్రీ, వై. సత్తయ్య, బీ. లింగారెడ్డి, కే. వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పందిరి శ్యాంసుందర్, కోశాధికారిగా ఎండీ.అబ్దుల్ ఖాదర్, కార్యదర్శిగా కోడి మల్లయ్య, టీ. కౌసల్య, సిహెచ్.బిక్షమయ్య, పుణ్యమూర్తి లింగయ్య, పులి కృష్ణమూర్తి, కార్యవర్గ సభ్యులుగా జై మల్లయ్య, సిహెచ్. చంద్రారెడ్డి, మిర్యాల కేశవులు, పీ. కృష్ణయ్య, బీ. క్రిస్టఫర్, ఎం. రేణుక, జీ.నర్సిరెడ్డి, పీ.సావిత్రి, ఎస్‌కేఎం.ఆస్కార్, అరుణశ్రీ ఎన్నికయ్యారు.

క్యాలండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-దామరచర్ల

తెలంగాణ రాష్ట్ర గీతా పనివారల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను దామరచర్లలో ఆదివారం ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాయిక్రింది సైదులు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మ బిక్షం స్థాపించిన గీతా పనివాళ్ల సంఘం, గీతా కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతుందన్నారు. గీతా వృత్తిని నమ్ముకుని జీవనం గడుపుతు ప్రమాదవశాత్తు మరణించిన వారికి పది లక్షలు ఎక్స్‌గ్రేషియో పెంచాలన్నారు. ప్రభుత్వం కల్లును శీతల పానీయంగా అందించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సొసైటీలకు ఐదు ఎకరాల నుండి 10 ఎకరాల చొప్పున ప్రభుత్వ భూమిని కొని తాటి ఈత వనాలు పెంచాలన్నారు. అదేవిధంగా గీత కార్మికులకు వ్యవసాయ కూలీలకు ఇస్తున్న 2000 పెన్షన్ కాకుండా ప్రత్యేక బడ్జెట్ తో గీతా కార్మికులకు 5000 పెన్షన్ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బత్తిని వెంకటేశ్వర్లు, బూర నాగేశ్వరరావు, సత్యం, పెండింగ్ కృష్ణ, బంటు బుచ్చయ్య తదితరులున్నారు.

సదానంద్ చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ సోదరుడు పొట్ట బత్తుల సదానంద్ ప్రథమ వర్ధంతి సందర్భంగా టిపిసిసి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా కట్టంగూరు మండలం భాస్కర్లబాయి గూడెం కాంగ్రెస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు పుట్టపంగి రవి దశదిన కర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ 5 వేలు ఆర్థిక సహాయం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నకిరేకల్, కట్టంగూర్ మండలాల నాయకులు ఉన్నారు.

గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

గిరిజనుల ఆరాధ్య దైవం, మార్గదర్శి సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ అని, యువత ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని బీఆర్ఎస్ యువనేత, యాదాద్రి ఇన్‌ఫ్రా చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. ఈ నెల 25 నుంచి 30వ తేది వరకు మహారాష్ట్రలోని జలగావ్ జిల్లా గోద్రీలో జరిగే అఖిల భారతీయ బంజారా కుంభమేళాకు వెళుటకు ప్రయాణం, భోజన వసతి ఖర్చుల నిమిత్తం శనివారం హైదరాబాదులో అయన కంపెనీలో కలసిన పీఏ పల్లి మండల గిరిజనులకు రూ.1,50,000 సమకూర్చి తన భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భగవాన్ సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆశీస్సుల కోసం బయలుదేరుటకు భక్తిభావంతో ఆర్థిక సహాయం అందించినందుకు శ్రీకాంత్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పెద్దగట్టు సర్పంచ్ దేపావత్ నరేందర్‌నాయక్ అన్నారు. ఆయన్ను కలిసిన వారిలో చందునాయక్, జగన్ నాయక్, రమేష్ నాయక్, లచ్చిరాం నాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

నవతెలంగాణ-చింతపల్లి

గ్రామాలలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం చింతపల్లి మండలం గోడుకొండ్ల, వీటి నగర్‌లో రూ.20లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.16లక్షలతో నిర్మిస్తున్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ప్రగతి విప్లవం కొనసాగుతోందన్నారు. దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో



ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ చైర్మెన్, చింతపల్లి జడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి, ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, స్థానిక సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, చింతపల్లి మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్‌రావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు, కొండూరు శ్రీనివాస్, మాస భాస్కర్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు చాంద్ పాషా, చింతకుంట్ల విజయ్, పూల యాదయ్య, ఈరటి మల్లేష్, ఉజ్జయిని రఘురాంరావు, బాదేపల్లి పులిరాజు, బాదేపల్లి నీరంజన్, కుంభం శ్రీశైలంగౌడ్, కేశగోని రవీందర్, కట్యూరి నారాయణగౌడ్, ఎండీ.ఖాలేద్, మల్లోజు గోపి, మామిడి పరమష్, కేతావత్ జగన్, సిమర్ల శ్రీనుయాదవ్, జిట్టా జగదీష్, గడ్డం శేఖర్, అబ్బయ్య, శంకర్, లాలుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

జనయేత్రి ఫౌండేషన్ విద్యా, వైద్యంపై సేవ చేయాలి

మిర్యాలగూడ : జనయేత్రి ఫౌండేషన్ విద్యా, వైద్యంపై మరింత సేవలు అందించాలని గిన్నిస్ బుక్ రికార్డు సాధించిన సంపత్‌కుమార్ అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో ఆదివారం జరిగిన జనయేత్రి ఫౌండేషన్ ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఎంఈఓ బాలాజీనాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగాలకు జనయేత్రీ ఫౌండేషన్ చేసిన సేవలు అభినందనీయమన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ మాట్లాడుతూ కుల, మత, వర్గ, వైషమ్యాలకు తావు లేకుండా, సహృదయంతో సేవానిరతిని పాటిస్తూ నిస్వార్థంగా పేదలకు, నిరుపేద విద్యార్థులకు, రోగులకు,ఆర్తితో తల్లడిల్లే అభాగ్యులకు సహాయ సహకారాలు ఫౌండేషన్ ద్వారా అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ప్రముఖ ఇంటర్నేషనల్ తైక్వాండో ప్లేయర్ కుమారి సింధు తపస్విని, సినీ నటులు వన్స్ మోర్ వాసు,ప్రముఖ రక్త దాత మోహినుద్దీన్, హైకోర్టు న్యాయవాది హమీద్, ప్రముఖ వైద్యులు జాడి రాజు, బాలాజీ, తులసి రామ్, నాగుర్, వికాష్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వెంకట్రామ్ నాయక్, మధీహా, ఏఎస్ఐలు కిషోర్, బిక్షం, జన విజ్ఞాన వేదిక నల్లగొండ జిల్లా పూర్వ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

మర్రిగూడ : మునుగోడు అభివృద్దే లక్ష్యంగా తను అనునిత్యం ప్రజల సేవ కోసం పనిచేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మర్రిగూడ మండలంలోని పలు గ్రామాలకు ఎంజీఎన్ఆర్, ఈజీఎస్ నిధుల ద్వారా నిర్వహిస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. భవిష్యత్తులో కేసీఆర్ చొరవతో మునుగోడు నియోజకవర్గం సస్యశ్యామలం కాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ దండు జగదీశ్వర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్, వైస్ ఎంపీపీ కట్యూరు వెంకటేశం, ఎఫ్ఎస్‌సీ ఎస్ చైర్మెన్ బాలం నరసింహ, పంచాయతీ రాజ్ ఏఈ యశ్వంత్, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచులకు నిధులు మంజూరు చేస్తా

దేవరకొండ : నల్లగొండ పార్లమెంటు నిధుల నుండి దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ సర్పంచులకు వివిధ పనులకుగాను నిధులు మంజూరు చేస్తానని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం నియోజకవర్గంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన సర్పంచులు హైదరాబాదులో ఆయన నివాసంలో ఎంపీని కలిసి తమ గోడును విన్నవించారు. నియోజకవర్గంలో కేవలం అధికారపాటికి చెందిన సర్పంచులకే గ్రామపంచాయతీ బిల్డింగులు, సీసీ రోడ్లకు సంబంధించిన పనులను ఇస్తున్నారని తమను కూడా మీ నిధుల ద్వారా ఆదుకోవాలని కోరారు. అందుకు వెంటనే స్పందించిన ఎంపీ తన పార్లమెంటు నిధుల ద్వారా దేవరకొండ మండలంలో ఉన్న 14 మంది సర్పంచులు అందరికీ ఎస్టీ కమ్యూనిటీ హాల్స్, అంగన్వాడీ భవనాలు, గ్రంథాలయ భవనాలు, డ్రయినేజీలు, వాటర్ ప్లాంట్‌లు, స్కూలుకు కాంపౌండ్ వాల్స్,కు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచులు ఎంపీని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు లోకసాని శ్రీధర్‌రెడ్డి, నేనావత్ బుజ్జి కుమార్, నరియా నాయక్, కడారి అయ్యన్న, నాగరాజు, నేనావత్ సుశీల లక్ష్మణ్, సరోజా జగన్, లక్ష్మణ్, సీతయ్య నాయక్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

దర్గా అభివృద్ధికి కృషి



చింతపల్లి : చింతపల్లి మండలంలోని పోలేపల్లి రాంనగర్ గ్రామంలోని గట్టు పీర్ల దర్గా ఉర్సు సందర్భంగా నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దర్గా అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మెన్ చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి,చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ గొపిడి కిష్టారెడ్డి,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు గున్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,రైతు బంధు మండల అధ్యక్షులు ఉజ్జిని విద్య సాగర్ రావు,మైనారిటీ అధ్యక్షులు చాంద్ పాషా, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రని జయప్రదం చేయండి

నల్లగొండ రూరల్ : ముసంపెల్లి నుండి నల్లగొండ వరకు డబల్ రోడ్డు నిర్మించాలని పాదయాత్ర జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నల్పరాజు సైదులు పిలుపునిచ్చారు. ఆదివారం నల్లగొండ మండల పరిధిలోని ముషంపల్లి గ్రామంతో పాటు మలక మరొక నాలుగు గ్రామాలు తిరిగి గో టు డోర్ కరపత్రాలు తెలిపారు. అదేవిధంగా గ్రామాల ప్రజల నుండి సంతకాలను సేకరణ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అంజయ్య, దొండ కృష్ణారెడ్డి, కొండ వెంకన్న, కొత్త అంజయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం నల్లగొండ జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను ఆదివారం తెలంగాణ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సూర్యాపేటలోని మినిష్టర్ క్వార్టర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఫిబ్రవరి 15న బంజారాల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత సేవాలాల్ మహారాజ్ జయంతి రోజున ఉద్యోగులకు సెలవు ప్రకటించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమావత్ నాగేశ్వర్‌రావు, కొర్ర కృష్ణ కాంత్‌నాయక్, రాష్ట్ర నాయకులు బానావత్ సైదులునాయక్, తిరుపతి నాయక్, జిల్లా నాయకులు శ్రీనివాసరావు, శంకర్ నాయక్, రామా నాయక్, భగ్గు నాయక్, వస్రం నాయక్, గౌతం నాయక్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులకు టీ షర్టులు పంపిణీ

నవతెలంగాణ-నల్లగొండ

నల్లగొండ పట్టణంలోని 43 వ వార్డు గొల్లగూడకు చెందిన ఫ్రీడం క్రికెట్ అసోషియేషన్ క్రికెట్ టీమ్‌కు నాగం ఫౌండేషన్ చైర్మెన్, బీజేపీ రాష్ట్ర నాయకులు నాగం వర్షిత్‌రెడ్డి ఆదివారం టీషర్టు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఆటల్లో ఎక్కువగా పాల్గొనాలని, ఆటలు ఆడటం వల్ల మానసికంగా ఆరోగ్యంగ ఎంతో ఆత్మ విశ్వాసంతో ఉంటారన్నారు. యువత తప్పుదోవ పడకుండా ఆటలపై ఎక్కువ దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగం హాస్పిటల్ మేనేజర్ ఫకీరు మోహన్‌రెడ్డి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-నకిరేకల్

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల షెడ్యూలు వెంటనే విడుదల చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక టీఎస్ యూటీఎఫ్ భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బదిలీలు, పదోన్నతులు ఏ విధంగా చేయాలో ప్రభుత్వానికి సూచనలు చేశారు. 2022లో రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, జీరో సర్వీస్‌తో ఉపాధ్యాయులకు బదిలీలు నిర్వహించాలని, గెజిటెడ్ ఉపాధ్యాయులకు ఐదు సంవత్సరాల పరిమితిని కొనసాగించాలని, పండిట్ పీఈటి పోస్టులను అప్గ్రేడ్ చేయాలన్నారు. ఈ సమావేశంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాల వెంకటేశం, జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి, ప్రతినిధులు రాగి రాకేష్, ఎండీ.రఫీ, ఏ.శంకర్, ఆర్.రఘు, కే.శ్రీను, పీ.జయసాగర్, పండుగ తిరుమలయ్య, వేణుగోపాల్, లింగారెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.